నవభూమి
హైదరాబాద్
06 సెప్టెంబర్,2025 శనివారం పేజీలు:13
www.epaper.navabhoomi.in



# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన గత పాలకులు

- ప్రైవేట్ యూనివర్సిటీలను పెట్టుకుని దోచుకున్నారు
- ప్రభుత్వ విద్యా రంగాన్ని సర్వనాశనం చేశారు
- విద్యా రంగంలో సమూల సంస్కరణలకు శ్రీకారం
- 'ఉపాధ్యాయ దినోత్సవం'లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 5:** గత పాలకులు 10 ఏండ్లలో ప్రభుత్వ విద్యా రంగాన్ని సర్వనాశనం చేశారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాలను పెట్టుకుని ప్రభుత్వ విద్యను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడానికి సంస్కరణలకు శ్రీకారం చుట్టానని సీఎం వెల్లడించారు. "ఉపాధ్యాయ దినోత్సవం"ను పురస్కరించుకొని మాదాపూర్ లోని శిల్పకళా వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి ఉపాధ్యాయుల ను ఉద్దేశించి సుదీర్ఘ ప్రసంగం చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో కేజీ టూ పీజీ నిర్బంధ విద్యను అందిస్తామని ప్రకటించిన కేసీఆర్ దాన్ని గాలికొదిలేసి సింగిల్ టీచర్ స్కూళ్లను మూసివేశారని విమర్శించారు. గత పాలకులు విద్యార్థులకు కనీసం నాణ్యమైన భోజనం కూడా పెట్టలేదని, ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని పేర్కొన్నారు. అత్యంత వివాదాస్పదమైన విద్యా శాఖను వదిలించుకోమని మిత్రులు సలహా ఇచ్చినా సరే ఇందులో సంస్కరణలు తేవడానికి తన వద్దనే ఉంచుకున్నానని సీఎం పునరుద్ఘాటించారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా పనిచేసిన ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించాలని సీఎం పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ నియామకాలు, బదిలీలు, పదోన్నతులతో సహా ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విద్యారంగాన్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి నర్సరీ నుండి చదువు చెప్పేందుకు కావలసిన ప్రణాళిక రూపొందిస్తున్నామని వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలను అమలు చేసేందుకు ప్రతి ఏటా 200 మంది ఉపాధ్యాయులను నైపుణ్య శిక్షణ కోసం విదేశాలకు పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పామని, ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నామని చెప్పారు. మన క్రీడాకారులు ప్రపంచ స్థాయిలో పోటీ పడేందుకు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడెమీని ఏర్పాటు చేశామని, క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. డ్రగ్స్, గంజాయి పట్టణ ప్రాంతాలకు కూడా పాకిందని సీఎం ఆందోళన వ్యక్తం చేస్తూ దీన్ని నిర్మూలించడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశామని, కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ముఖ్యమంత్రి సత్కరించారు. తొలుత విద్యార్థినుల నుంచి గౌరవ వందనం స్వీకరించి విద్యార్థినీ, విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ లోని స్టాళ్లను సందర్శించి వాటి గురించి అడిగి తెలుసుకుని అభినందించారు. ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్, స్కూల్ బ్యాండ్ విద్యార్థులతో కరచాలనం చేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అధ్యక్షతన జరిగిన ఈ టీచర్స్ డే వేడుకల్లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రజా వ్యవహారాల సలహాదారు కె.కేశవరావు, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, విద్యాశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# రేపు హైదరాబాద్‌కు హరీశ్, కవిత ఎపిసోడ్లో కొత్త టర్న్!

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 5 :** హైదరాబాద్‌కు రేపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు వస్తున్నారు. లండన్ పర్యటన నుంచి ఆయన రేపు తెల్లవారుజామున 5 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు చేరుకోనున్నారు. గత సోమవారం హరీశ్‌రావు, యూకే పర్యటనకు వెళ్ళిన సంగతి తెలిసిందే. మరో వైపు, కవిత ఎపిసోడ్‌పై హరీశ్ రావు ఎలా స్పందిస్తారనే దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. అయితే, కవిత ఎపిసోడ్‌ను బీఆర్ఎస్ నాయకత్వం లైట్ తీసుకుంటోంది. అటు, హరీశ్ రావుకూడా తనపై కవిత చేసిన తీవ్ర ఆరోపణలను పట్టించుకోరని కూడా భావిస్తున్నారు. పార్టీకి కేసీఆరే సుప్రీం అంటున్నారు బీఆర్ఎస్ ముఖ్య నేతలు. ప్రజల కోసం కలిసి పనిచేయడమే కేసీఆర్ నేర్పించారని హరీశ్ రావు చెబుతున్నారు.

# హైదరాబాద్ హైటెక్స్‌లో 'కొలువుల పండుగ'కార్యక్రమం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- గత పదేళ్ల బీఆరెస్ పాలనలో ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నా వారి సమస్య పరిష్కరించలేదు
- రెవెన్యూ శాఖ సిబ్బందిని ఒక దొంగలుగా, దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేశారు
- తెలంగాణ చరిత్రలో పోరాటాలన్నీ భూమి కోసం జరిగినవే
- కొమురంభీం, చాకలి అయిలమ్మ, రావి నారాయణరెడ్డిలాంటి వాళ్లు భూమి కోసమే పోరాడారు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 5 :** భూమి కోసం పోరాటాలే కాదు భూదాన్ ఉద్యమానికి పునాదులు పడింది కూడా తెలంగాణ ప్రాంతంలోనే వెదిరె రామచంద్రా రెడ్డి వేలాది ఎకరాలు పేదలకు పంచి భూదానోద్యమం చేశారు ఆనాడు పీవీ నర్సింహారావు అగ్రికల్చర్ సీలింగ్ యాక్ట్ తీసుకొచ్చి అసైన్డ్ భూములను పేదలకు పంచారు భూమిని చెరబట్టిన వారిని తెలంగాణ ప్రజలు దిగంతాలకు తరిమారు గత ప్రభుత్వంలో ధరణి భూతాన్ని తెచ్చి భూములను కొల్లగొట్టాలని చూశారు తమ దోపిడీకి వీఆర్వో వీఆర్ఏ లు అడ్డుగా ఉన్నారని వారిని దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేశారు మిమ్మల్ని



దోపిడీదారులుగా చిత్రీకరించారు ధరణి తెచ్చిన సమస్యలతో విసిగిపోయిన ఓ రైతు ఇబ్రహీంపట్నంలో అధికారిపై పెట్రోల్ పోసి నిప్పంటించారు సిరిసిల్లలో అధికారులపై తాళి బొట్టు విసిరిన పరిస్థితి ఇది అధికారుల వల్ల జరగలేదు.. ఇది నాటి పాలకులు సృష్టించినవైరస్ ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తామని ఆనాడు చెప్పాం ఇచ్చిన మాట ప్రకారం ధరణి మహమ్మారిని వదిలించి భూ భారతి చట్టం తీసుకొచ్చాం ధరణితో పట్టుకున్న దరిద్రాన్ని భూభారతితో పరిష్కరించే ప్రయత్నం చేశాం ప్రభుత్వానికి పేద ప్రజలకు మీరు వారధులుగా నిలవాలి పేద ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మిమ్మల్ని తిరిగి నియమించాం ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇల్లు తగలబెట్టుకుంటామా ఎవరో



కొందరు తప్పులు చేశారని మొత్తం వ్యవస్థనే రద్దు చేస్తారా? వాళ్లు చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారు. లక్ష కోట్లు కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయింది.. మరి వాళ్ళనేం చేయాలి. తెలంగాణ సాధనలో, ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వాములైన మీరు ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా పనిచేయాలి భూ భారతి చట్టాలను అమలు చేయడమే కాదు.. సాదా బైనామాల సమస్య పరిష్కరించాలి ఇది మీ ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య గత పాలకులు మిమ్మల్ని తెలంగాణా సమాజంలో దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేశారు మీ మీద పడ్డ మచ్చను చెరుపుకునే అవకాశం మీకు వచ్చింది ఆ ముద్రను చెరిపేసి.. ఆనాటి పాలకుల తప్పుడు విధానాలను ప్రజలకు వివరించండి మీపై చేసిన ఆరోపణలు తప్పు అని నిరూపించుకునేలా పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించండి



# చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ లడ్డు కైవసం చేసుకున్న నారాగూడెం శ్రీరామ్ రెడ్డి





రాజేంద్రనగర్ నవభూమి సెప్టెంబర్ 5: హైదర్ గూడ చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ లడ్డు నారాగూడెం శ్రీరామ్ రెడ్డి రూ.72,000 కైవసం చేసుకున్నారు. రాజేంద్రనగర్ మండల పరిధిలోని హైదర్ గూడ చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుడి లడ్డుని (72,000) డెబ్బై రెండు వేల రూపాయలకు హైదంనగర్ కు చెందిన నారాగూడెం శ్రీరామ్ రెడ్డి కైవసం చేసుకున్నారు. అనంతరం ప్రతిష్టించిన మట్టి వినాయకుడిని అక్కడే నీటిలో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులందరూ పాల్గొన్నారు

# ఆదిదేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

## ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవి రాజు

## పలు మండపాలను సందర్శించిన ఏసీపీ





ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 5 (నవభూమి ప్రతినిధి): విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు ఆకాంక్షించారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామ పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజు మాట్లాడుతూ ఐక్యత, భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులను అందించాలని విఘ్నేశుడిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాచారం ఎస్సై ఉయ్యాల మధు, ఇందిరమ్మ కాలనీవాసులు, భగత్ సింగ్ యూత్ సభ్యులు, మాల్ గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పాల్వంచలో పలు ప్రాంతాల్లో అన్నదానం

## కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచటౌన్ సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టణం పరిధిలోని నవభారత్ గాంధీ నగర్ లో జరిగిన అన్నదానం కార్యక్రమంలో, జగ్గు తండా లో జరిగిన అన్నదానం కార్యక్రమంలో, పాత పాల్వంచలో జరిగిన అన్నదానం కార్యక్రమంలో పాల్వంచ మండలం పరిధిలోని కేశవాపురం లో జరిగిన అన్నదానం కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ,డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు ఎర్రం శెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, వై.వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్,మాలోత్ కోటి నాయక్, బానోతు బాలు నాయక్, దేవి, తదితరులు పాల్గొన్నారు

# రూ.లక్ష పలికిన సాయిరాం నగర్ కాలనీ గణనాథుని లడ్డూ

## ■ వేలంలో దక్కించుకున్న నల్లబోలు సుజాత మహిపాల్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 5 (నవభూమి ప్రతినిధి): గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన వినాయకుని మహా ప్రసాదం లడ్డూ ను వేలం పాటలో భారీ ధరకు భక్తులు కైవసం చేసుకుంటున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సాయిరాం నగర్ కాలనీలో ప్రతిష్టించిన గణేష్ నిమజ్జనం శుక్రవారం భక్తులు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. 9 రోజుల పాటు నిత్య పూజలు అందుకున్న వినాయకునికి పెద్ద ఎత్తున వీడ్కోల్ పలికారు. కాలనీ వాసులు కలిసి ఊరేగింపుగా తీసుకువెళ్తూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా వినాయకుడి లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో నల్లబోలు సుజాతమహిపాల్ రెడ్డి దంపతులు రూ.1 లక్ష కు లంబోదరుడి మహా ప్రసాదం లడ్డును దక్కించుకున్నారు. ఇంటింటా ప్రత్యేక పూజలు అందుకున్న బొజ్జవినాయకుడికి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. డప్పు వాయిద్యాలు, ఆట పాటలు, పండరి భజనలు భక్తి భావాలతో ఆడ, మగ చిన్నారులు, మహిళల కేరింతల మధ్య శ్రీ సాయిరాం నగర్ కాలనీ వాసులు నిమజ్జనం నిర్వహించారు. అంతకు ముందు భారీ స్థాయిలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. నిమజ్జనోత్సవంలో భాగంగా భక్తులకు పులిహోర, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం వినాయకుడిని అంగరంగ వైభవంగా ఆట, పాటలతో శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన ఉత్సవాల్లో శ్రీ సాయిరాం నగర్ కాలనీ వాసులు, పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు నిర్ణయం చారిత్రాత్మకం

## ■ శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జి రవికుమార్ యాదవ్

## ■ 'ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం'





శేరిలింగంపల్లి (ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 5: సామాన్య ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ జీఎస్టీని తగ్గించడం చారిత్రాత్మక నిర్ణయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని హైటెక్ సిటీలో భారత ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గంగల రాధాకృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీకి పాలాభిషేకం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తున్నదని కొనియాడారు. ఇటీవల ప్రధాని మోదీ నాయకత్వంలో జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తాయని తెలిపారు. ముఖ్యంగా హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌పై ఉన్న 18 శాతం జీఎస్టీని పూర్తిగా హద్దు చేయడం, విద్య, వ్యవసాయ రంగానికి సంబంధించిన పరికరాలు, సామాగ్రిని గణనీయంగా తగ్గించడం, కార్లు, బైకులపై పన్నులు తగ్గించడం ఎంతో గొప్ప విషయమని తెలియజేశారు. జీఎస్టీ అధికంగా ఉన్న స్లాబులను ఎత్తివేయడం గణనీయంగా తగ్గించడం వల్ల సామాన్య మధ్యతు ప్రజలకు ఎంతో ఊరట కలుగుతుందని అన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలతో పాటు అన్ని వర్గాలు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నారని రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆంజనేయులు సాగర్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ గౌడ్, బాలు నాయక్, మహేందర్, శివ యాదవ్, నవీన్ రెడ్డి, సాయి, శీను నాయక్, కిరణ్ రెడ్డి, కురుమయ్య, సుమన్, భారతి, బాలమ్మ, రాజేశ్వర్ రెడ్డి, వివిధ మోర్చాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గౌతమీ నగర్ గణేష్ లడ్డు రూ.2.82 లక్షలు

## ■ కైవసం చేసుకున్న కసిరెడ్డి రఘునాథ్ రెడ్డి



శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 5: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ప్రతిష్టించిన గణేష్ మండపాల వద్ద లడ్డూ వేలం పాటలు జోరుగా కొనసాగుతున్నాయి. చందానగర్ డివిజన్ పరిధిలోని గౌతమీ నగర్ లో రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ విఘ్నేశ్వరుడి మహా లడ్డును కసిరెడ్డి రఘునాథ్ రెడ్డి రూ.2.82 లక్షలకు దక్కించుకున్నారు. కాలనీ సలహాదారు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, తమ కుటుంబ సభ్యులతో కలిసి గణేష్ లడ్డును ఊరేగింపుగా తమ స్వగృహానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వేలం పాటలో గణేష్ లడ్డును దక్కించుకున్న కసిరెడ్డి రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులకు అసోసియేషన్ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు శుభాకాంక్షలు తెలిపారు. గణపతి ఉత్సవాల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వారిచే వాడవాడల శ్రీనివాస కళ్యాణం కుంకుమ పూజ యువతి యువకులచే గణపతి మహా హోమం శ్రీ కంఠ గాయకుల శ్రీ దీక్షితుల సుబ్రహ్మణ్యం గారితో భక్తి దానలహరి సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు కుట్టిగోటుడు ఉత్సవాలు నిర్వహించారు. తదనంతరం కాషాయ పగిడీలు ధరించిన యువతీ యువకులు, కాలనీవాసులు, మహిళలు బ్యాండ్ మేళాలతో నృత్యాల మధ్య పర్యావరణహితమైన మట్టి గణపతిని కాలనీలో ఘనంగా ఊరేగించి నిమజ్జనం గావించారు. ఈ లంబోదరుడి ఉత్సవాల్లో వివేకానంద యూత్ అసోసియేషన్, ఉత్సవ కమిటీ, గౌతమి నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కోదండరాం జన్మదిన వేడుకలు

- పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన జన సమితి నేతలు
- సర్వమత పెద్దల ఆశీర్వాదం తీసుకున్న కోదండరాం
- భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన ఉద్యమకారులు





**ఉప్పల్ -నవభూమి :** తెలంగాణ ఉద్యమ రథసారథి తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు పార్టీ కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాంపల్లి పార్టీ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా సర్వమత పెద్దల ఆశీర్వాదం కోదండరాం స్వీకరించారు. పార్టీ కార్యకర్తల అభిమానుల సమక్షంలో కోదండరాం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కోదండరాంను పలువురు శాలువలతో, పుష్పగుచ్చాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకలు సమాజ సేవ కోసం, సమాజంలో మరింత బాధ్యతను పెంచే విధంగా చేశాయని కోదండరాం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. కోదండరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, మహిళా జన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి, యువజన జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సలీం పాషా, విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్, బీసీ జన సమితి అధ్యక్షుడు జస్వంత్ కుమార్, కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ ఆకుల శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధారసత్యం, నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, జన సమితి నాయకులు సర్దార్ వినోద్ కుమార్, కార్యాలయ ఇంచార్జ్ హనుమంత రెడ్డి, మహిళా జన సమితి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పుష్పలీల, నాయకులు జైపాల్ రెడ్డి , మెరుగు శ్రీనివాస్ యాదవ్, లక్ష్మణ్, సయ్యద్ ఇస్మాయిల్, హనుమంత్ గౌడ్, రమేష్, అజయ్ గౌడ్, వెంకటయ్య, రవీందర్ యాదవ్ సురేష్, భాష, సాయి, దయాకర్, జహీర్, బాలరాజు, వీరన్న తదితరులు ఉన్నారు. శుభాకాంక్షలు తెలియజేసిన ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల సంఘాల నేతలు చీమ శ్రీనివాసరావు నేతృత్వంలో పలువురు ఉద్యమకారులు కోదండరాం నివాసం వద్ద ఆయనకు పుష్పగుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యమకారుల జేఏసీ నాయకులు రామగిరి ప్రకాష్, లాలయ్య నేతృత్వంలో మరో ఉద్యమకారుల సంఘం నేత మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఉద్యమకారులు కోదండరాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సుల్తాన్‌పల్లిలో భారీగా పలికిన లడ్డు వేలం పాట



**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిది-** సెప్టెంబర్ 05. మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో గణపయ్య వేల పాటలో 1,60,000కు యాటకారి హరి హరిచందన్ గణపయ్య లడ్డును వేలంపాటలో దక్కించుకున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో శుక్రవారం ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిమజ్జనం రోజు ఏర్పాటు చేసిన వేలంపాటలు ఒక లక్ష అరవై వేలకు యాటకార హరిచందన్ ముదిరాజ్ తండ్రి వేటకారి శ్రీరాములు ముదిరాజ్ దక్కించుకున్నారని తెలిపారు. వారికి భగవంతుడు యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ప్రగతి యూత్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు

# అధిక రేటుతో లడ్డును కైవసం చేసుకున్న కనకమామిడి బిక్షపతి

## కెవిఎం బ్రదర్స్ ఆధ్వర్యంలో లడ్డు కైవసం చేసుకున్నారు



**రాజేంద్రనగర్-నవభూమి:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామంలో గురువారం సాయంత్రం రోజున లడ్డువేలం లో పాల్గొన్న కనకమామిడి బిక్షపతి లడ్డు వేలంలో నాలుగు లక్షల 67 వేల రూపాయలతో లడ్డును కైవసం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో కెవిఎం బ్రదర్స్ ఆధ్వర్యంలో గణనాథుని యొక్క లడ్డును అధికంగా ధర పలికింది కనకమామిడి కృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లడ్డూ వేలంలో పాల్గొంటామన్నారు గతంలో కూడా ముదిరాజ్ సంఘంలో లడ్డు వేలం పాటలో పాల్గొన్నమన్నారు అదేవిధంగా ఈ సంవత్సరం కూడా నాలుగు లక్షల 67 రూపాయలతో లడ్డున కైవసం చేసుకున్నామన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నీరటి రాజుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు లడ్డును కైవసం చేసుకున్న అనంతరం భాజా భజంత్రులతో లడ్డును ఇంటి సమీపానికి తీసుకెళ్లారు

# నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నాం : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్5:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్నిమర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు





# ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనది

- హెచ్‌సియు. ప్రొఫెసర్ మీనా హరిహరన్
- 35 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, సెప్టెంబర్ 4:** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని హైదరాబాద్ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ హెల్త్ సైకాలజీ పూర్వ అధ్యక్షులు ఆచార్య మీనా హరిహరన్ అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రదీపనం చేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, గురుకుల కళాశాలలతో పాటు జిల్లా పరిషత్తు ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలలో పనిచేస్తున్న 35 మంది అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను శాలువ, జ్ఞాపిక, పగిడి, తాంబూలంతో సాంప్రదాయబద్ధంగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని బిల్డర్, సంఘ సేవకులు తూనిక రాఘవేంద్రరావు సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య మీనా హరిహరన్ మాట్లాడుతూ గురువు అనేది సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి అని, తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదేనని అన్నారు. గురువు తన శిష్యుల అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞాన జ్యోతిని వెలిగిస్తారని తెలిపారు. క్రమశిక్షణ, మానవతా విలువలు, ఆత్మవిశ్వాసం పెంపొందించి వారి సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విశిష్ట సేవలను స్మరించుకుంటూ ఆయన రాజకీయవేత్తగా, తత్వవేత్తగా, రాజనీతిజ్ఞుడిగా, రచయితగా, విద్యావేత్తగా దేశానికి అందించిన సేవలను కొనియాడారు. రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం యువ అధ్యాపకులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు, బసవలింగం, తాజ్ బాబు, వసుంధర, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు, జివి రావు, శివరామకృష్ణ, బాలాజీ, విష్ణు ప్రసాద్, ఖాదర్ మొయినుద్దీన్, సత్యవాణి, వరలక్ష్మి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఘాట్ల పరిశీలన-పోలీస్ అధికారులు సూచనలు-అడిషనల్ డీసీపీ ప్రసాదరావు

**ఖమ్మం క్రైం, నవభూమి, సెప్టెంబర్ 5 :**గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడంలో భాగంగా ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు, ప్రకాశ్ నగర్ మున్నేరు, ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా వైపు ఉన్న మున్నేరు వద్ద ఏర్పాటుచేసిన నిమర్జన ఘట్లను అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించి, వినాయక విగ్రహా వాహనాల రాకపోకల మార్గలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ మధ్యన సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కట్టుదిట్టం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాహనంలో విగ్రహం వెంట ఇద్దరికి మించి అనుమతి లేదన్నారు. ఎవరైనా ఉన్నట్లు గమనిస్తే వెంటనే వారిని దీప్తి పంపి వేయవలసిన స్థానిక బందోబస్తు పోలీసులుదే అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జీఎస్టీ తగ్గింపు: ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



**మేడ్చల్ - సెప్టెంబర్ 5:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ఆధ్వర్యంలో ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ఘట్కేసర్ మున్సిపల్ లోని అంబేద్కర్ చౌరస్తా లో కేంద్ర ప్రభుత్వం జిహెటి స్లాబ్ రెట్లు భారీగా తగ్గించడంతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించినందుకు.. మెడికల్, లైఫ్ ఇన్సూరెన్స్ పై జిహెటి పూర్తిగా ఎత్తివేసారు దీంతో దేశంలోని పేద మధ్యతరగతి ప్రజలకు భారీ లాభం చేకూరనున్న శుభసందర్భంగా మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి నాయకులు, కార్యకర్తలు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సింగిరెడ్డి వెంకట్ రెడ్డి విచ్చేశారు అలాగే జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండ్ల రామతీర్థ, పాడిగం వీరేశం, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి చల్లక శ్రీధర్, మంగు రాధిక, కార్యదర్శి సిద్దిరాజ్, కోశాధికారి మెడబోయిన నరేష్, సీనియర్ నాయకులు పల్లె మధు, మంగు శ్రీనివాస్ రావు, ఏనుగు మచ్చేందర్, ఎర్రోళ్ల శ్రీరాములు, జైపాల్ రెడ్డి, భాను ప్రకాష్, బాల్ నర్సింహ, శ్రీనివాస్, చిల్కమరి మహేష్, యువమోర్చ సురేందర్ యాదవ్, కనుకుర్తి మనోజ్ కుమర్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గణనాథులను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 5:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో సూరారం సాయిబాబా నగర్, సంజయ్ గాంధీనగర్, న్యూ లాల్ బహుదూర్ నగర్, వీనస్ ఎంక్లేవ్, జిన్నారం కాలనీ, దేవేందర్ నగర్, రావినారాయణ రెడ్డి నగర్, ఎన్టీఆర్ పలు వినాయక మండపాలను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో మరియు నిమజ్జనంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి డివిజన్ అధ్యక్షులు సాయినాద్ నేత , భరత్ కుమార్ తదితర నాయకులు

## భద్రాచలంలో లాడ్జిలో ఆత్మహత్య పాల్పడిన ప్రేమ జంట

**భద్రాచలం ఆగస్టు 5 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం పట్టణంలోని కరకట్ట సమీపంలో గల ఒక ప్రైవేట్ లాడ్జిలో ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడ్డారు. బాలికది అశ్వాపురం మండలం పాములపల్లి, యువకునిది ఆంధ్రప్రదేశ్లోని కుక్కునూరు మండలం రావిగూడెం గ్రామానికి చెందిన రవిగా గుర్తించారు. ఇద్దరు గురువారం లాడ్జి రూమ్ అద్దెకు తీసుకోగా, శుక్రవారం ఉదయం అపస్మారక స్థితిలో ఉన్న ఇద్దరిని చూసిన లాడ్జి సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. యువకుడు అప్పటికే మరణించాడని వైద్యులు తెలిపారు. బాలిక చికిత్స పొందుతూ మృతి చెందింది. యువకుడి వయసు 34 సంవత్సరాలు కాగా, బాలిక వయసు 16 సంవత్సరాలు కావడం విశేషం. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీరిద్దరూ క్రిమి సంహారక మందు సేవించినట్లు తెలిసింది. రవికి వివాహం జరిగి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నట్లుగా తెలిసింది.

## పేదల మధ్యతరగతి ప్రజల అభివృద్ధి మోదీ లక్ష్యం- ఏనుగు సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ - సెప్టెంబర్6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని పిర్జాదిగుడ కార్పోరేషన్ బీజేపీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం.ఎర్రకోట బురుజులపై చెప్పిన మాటను నిలబెట్టుకున్న మన ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు - ఏనుగుసుదర్శన్ రెడ్డికొత్త జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలందరికీ మరింత లాభం పాలు, మందులు, విద్యా వస్తువులు 0% జిఎస్ట్ ట్రాక్టర్లు, ఇరిగేషన్ పరికరాలు5% జిఎస్ట్ మాత్రమే బైక్లు, కార్లు, ఆటోలు 28% నుంచి 18% తగ్గింపుఎంఎస్ఎంఇ స్టార్టప్స్కి %-% సులభ రిజిస్ట్రేషన్ %ఽ% వేగవంతమైన రిఫండ్లురైతు నుండి విద్యార్థి వరకు,వ్యాపారి నుండి వినియోగదారు వరకు, అందరికీ ఊరట ఇచ్చే సంస్కరణలు!ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైయస్సార్ మాట్లాడుతు ఇదిరైతు నుండి విద్యార్థి వరకు,వ్యాపారి నుండి వినియోగదారు వరకు, అందరికీ ఊరట ఇచ్చే సంస్కరణలు, కేవలం పన్ను సంస్కరణ కాదు. వికసిత భారత్ కోసం బలమైన అడుగు.అన్నారు.



ఈ కార్యక్రమం లో జిల్లా యువమోర్చా అధ్యక్షులు పవన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప్ , జిల్లా అధికార ప్రతినిధి జైపాల్ రెడ్డి , సుజాత, సీనియర్ నాయకులు కరుణాకర్ రెడ్డి, సుధాకర్ చారి, శశి, ప్రధాన కార్యదర్శి బాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పి. నాగిరెడ్డి ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులు

■ **రాధాకృష్ణన్ చూపిన మార్గంలో పయనించాల్సిన ఆవశ్యకత ఉంది**

**కూకట్పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 5 :** భారత మాజీ రాష్ట్రపతి, ఉపాధ్యాయ దినోత్సవం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 137వ జయంతిని పురస్కరించుకుని గురువారం కూకట్పల్లిలో కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. కూకట్పల్లి కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగిరెడ్డి మాట్లాడుతూ, రాధాకృష్ణన్ గొప్ప విద్యావేత్త, తత్వవేత్త అని, ఆయన చూపిన మార్గంలో పయనించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఎం. సంతోష్ కుమార్, టి.



సంతోష్ కుమార్, యూనిస్, వెంకటేష్, సూర్య నారాయణ మూర్తి, వెంకటేశ్వర్ రెడ్డి గోపాల్ కృష్ణా యాదవ్ కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌పి కాలనీ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

■ **కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావులు**

**కూకట్పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 5:** విద్యావ్యవస్థలో ఉపాధ్యాయుల కృషిని గుర్తించేందుకు ఆర్పి కాలనీ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. ఇందిరా గారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకకు మాధవరం రోజా దేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా మాధవరం రోజా దేవి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కేవలం విద్యను మాత్రమే కాకుండా, విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి వంటి మంచి లక్షణాలను



విద్యార్థుల్లో పెంపొందిస్తారని ఆమె కొనియాడారు. సమాజం అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు అమూల్యమైనవని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులైన రవీందర్, నరసింహ, సంధ్యరాణి, గోపిక, చంద్ర రాణి, అఫ్సారా, అలాగే విద్యార్థులు రాజేందర్, శ్రీనివాస్, నరేష్, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## దూల్లపల్లి,కొంపల్లిలో గణనాథుడి నవరాత్రుల పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 5:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని దూల్లపల్లి,కొంపల్లి, గజనన అపార్ట్మెంట్, మరియు 125 గాజులరామారం డివిజన్ ప్రిస్టిన్ ప్యాలస్, వొక్షిత్ 1%ఽ%2, వేనోస్ 1%ఽ%2, జెఎన్ఎన్ యుఆర్ఎం లలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నిన్న రాత్రివేళలో పలు గణపతి మండపల వద్దకు వెళ్ళి



గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మండపల వద్ద అన్నదాన కార్యక్రమం ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, జిమ్మీ దేవేందర్, బి.శివకుమార్,వల్లెపు వేణు, గోపాల్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, పవన్ గుప్తా, శ్రీకాంత్, సురేష్, దప్పు నరేందర్, నాగిరెడ్డి, రవీందర్, సురేష్, రాజేందర్ ప్రసాద్, ప్రసాద్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ లడ్డును వేలం పాటలో రు.99,999లకు దక్కించుకున్న తరుణ్ ముదిరాజ్





**మేడ్చల్ - సెప్టెంబర్ 5:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపల్ ఇడ్లయఎస్ కాలనీ స్వామి వివేకానంద యువజన సంఘం వారిఆధ్వర్యంలో గత తోమ్మది రోజులుగా అతి పవిత్ర%శీ%గా పూజలందుకుంటున్నా శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి లడ్డు ను వేలం లో 99,999/- రూ.లకు తరుణ్ ముదిరాజ్ . దక్కించుకున్నారు. అదేవిధంగా శాలువను 36000/- లకు పి శశిధరన్ దక్కించుకున్నారు.

# తెలంగాణ బిజెపి చీఫ్ రామచంద్రరావును మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 5:(నవభూమి ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి డాక్టర్ రాజు సుబ్బారావు రచ్చ చక్రధర్ శ్రీనివాస్గ

# బండి రమేష్ సమక్షంలో వీరన్న బాబు జన్మదిన వేడుకలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 5:** ఫతేనగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు వి. వీరన్న బాబు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం రోజున కూకట్ పల్లి శ్రీ హేమ దుర్గ భవన్‌లో ఘనంగా జరిగాయి. కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో రమేష్ కేక్ కట్ చేసి వీరన్న బాబుకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, కామినేని వాసు, శివ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# అనుభవంగల ప్యానెల్‌ను ఎంచుకున్నపుడే బంగారు భవిష్యత్తు

■ బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 5:(నవభూమి ప్రతినిధి)** ఐడిపిఎల్ లోని ఎల్.ఎస్.ఫంక్షన్ హాల్ లో హెచ్ఎంటి ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆర్థిక క్రమశిక్షణ ఉన్నప్పుడే బంగారు భవిష్యత్తు సాధ్యమని, ఖర్చు అయిన తర్వాత మిగిలిన డబ్బును సేవింగ్ గా చూస్తున్నామని, నేటి యువత తమ ఆలోచన ధోరణిని మార్చుకొని ముందుగా సేవింగ్స్ కు ప్రాధాన్యత నిచ్చి ఆ తర్వాతే ఖర్చు చేసినప్పుడు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమన్నారు. మంచి ఆలోచనతో అనుభవం, నిబద్ధత, నిజాయితీ గల ప్యానెల్ హెచ్ఎంటి ఎంప్లాయిస్ ఉద్యోగుల అభివృద్ధి కోసం పనిచేస్తున్న సంఘ సభ్యులకు నా అభినందనలు. ప్రతి ఒక్కరి సొంతింటి కలను నెరవేర్చాలనే ఆలోచనతో హౌసింగ్ సొసైటీని ఏర్పాటుచేసి ఉద్యోగుల అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఈ ప్యానెల్ కు ఉద్యోగులందరూ ఎన్నుకోవాలని, హెచ్.బి.ఎస్ ప్యానెల్ కు నా సంపూర్ణ మద్దతు ఉంటుంది. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ సొసైటీ సభ్యులు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ని పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జీఎం రాజేందర్, హెచ్.బి.ఎస్ డైరెక్టర్లు పండరి, సత్యనారాయణ, తులసీదాస్, అనంతరాములు, శ్రీశైలం, కళావతి, దివ్య జ్యోతి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీశైలం, మాజీ ఆఫీస్ బేరర్స్ మాధవా చారి, బల్వంత్ రెడ్డి, వెంకన్న, సంఘం నాయకులు దేవేందర్, మధు కృష్ణ, కో - ఆప్షన్ సభ్యులు మురళీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో డెన్మార్క్ రాయబారి రాస్మస్ క్రిస్టేన్సన్ భేటి

■ రెండు దేశాల మధ్య వాణిజ్య,పారిశ్రామిక సంబంధాలపై చర్చ

■ తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 5 :** రెండు దేశాల మధ్య వాణిజ్య,పారిశ్రామిక సంబందాల పై చర్చ తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డెన్మార్క్ రాయబారితో జరిగిన భేటీలో వాణిజ్య,పారిశ్రామిక రంగంలో రెండు దేశాల మధ్య మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న నగరాలలో హైదరాబాద్ ఒకటి అని ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు అన్ని రకాలుగా అనుకూల వాతావరణం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గ్లోబల్ సిటీగా రూపాంతరం చెందుతున్న హైదరాబాద్ నగరంతో పాటు తెలంగాణా రాష్ట్ర విశిష్టతను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయనకు వివరించారు. ఐ. టి రంగంలో దూసుకుపోతున్న హైదరాబాద్ మహానగరంలో ఇక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఆధునిక వసతులు,ఫార్మా రంగంలో పురోగతిని ఆయన వివరించారు. ఇప్పటికే తెలంగాణా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచం నలుమూలల నుండి పారిశ్రామిక వేత్తలు తరలి వస్తుంన్నారని డెన్మార్క్ లాంటి దేశం కుడా ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు.

# హబ్సిగూడ డివిజన్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలు

**ఉప్పల్-నవభూమి:** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హబ్సిగూడ డివిజన్‌లోని గోఖలేనగర్, శ్రీనివాసపురం వెంకట్ రెడ్డి నగర్, గణేశ్ నగర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాలను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ ప్రభాకర్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం మండప నిర్వాహకులు అతిథులను శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ బిజెపి డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్, దేవసాని బాలచందర్, తిండేరు హనుమంతరావు, గడ్డం సాయికిరణ్, బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, దారం వెంకటేష్ గుప్తా, పీసరి శంకర్, ఆవుల సుధాకర్, సోమశ్రీనివాస్ గుప్తా, కోండేరు స్రవంతి పాల్గొన్నారు



# సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర







**కుత్బుల్లాపూర్ – సెప్టెంబర్ 5:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హైస్కూల్లో మాజీ రాష్ట్రపతి భారతరత్న శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని స్మరించుకుంటూ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రధానోపాధ్యాయులు మండవ. శ్రీనివాస్మాట్లాడుతూ,ఉపాధ్యాయులు సమాజ శిల్పులు తరగతి గది తారలు అని సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని కొనియాడారు. విద్యార్థులకు విద్య బుద్ధులను నేర్పి మంచి పౌరులుగా తీర్చిదిద్దడం ద్వారా మంచి సమాజం ఏర్పడేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. తరువాత సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి కార్యక్రమంలో ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎం. సునీత, వైస్ ప్రిన్సిపాల్ పి.లత, మ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కూకట్‌పల్లిలో మండపాల వద్ద టీపీసీసీ అధ్యక్షుడి ప్రత్యేక పూజలు

## గణనాథుడిని పూజించడం ద్వారా ప్రతి ఒక్కరి జీవితంలో ఆటంకాలు తొలగిపోతాయి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 5:** గణేష్ నిమజ్జనానికి ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉండటంతో నగరంలోని గణేష్ మండపాల వద్ద భక్తుల సందడి నెలకొంది. ఈ నేపథ్యంలో పలు మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ అధ్యక్షుడు మండి రమేష్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించారు. ఎన్ఆర్ఎస్‌సి కాలనీ, భగత్ సింగ్ నగర్, కెపిహెచ్‌బి కాలనీ, మలేషియా టౌన్‌షిప్, ఫోర్త్ ఫేజ్ వంటి ప్రాంతాల్లోని గణేష్ మండపాలకు ఆయన స్థానిక నాయకులతో కలిసి వెళ్లారు. అక్కడ విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మండపం నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణనాథుడిని పూజించడం ద్వారా ప్రతి ఒక్కరి జీవితంలో ఆటంకాలు తొలగిపోయి, అభివృద్ధి త్వరితగతిన సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు



## న్యాక్ ట్రైనర్‌కు జాతీయ అవార్డు రావడం పట్ల

# మంత్రి కోమటి రెడ్డి హర్షం

- రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న స్నేహలతను అభినందించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ విభాగంలో జాతీయ ఉత్తమ టీచర్స్ అవార్డు అందుకున్న స్నేహలత
- నైపుణ్యాలకు ఉత్తమ వేదికగా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఎన్ఏసిను బలోపేతం చేస్తున్నామన్న మంత్రి
- వేల మందికి నాణ్యమైన నైపుణ్య శిక్షణ ఇస్తూ..ఉపాధి కల్పన పెంపొందించడంపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక దృష్టి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 5:** నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్ష న్ ఎన్ ఎ సి ను అత్యుత్తమ స్కిల్ డెవల్మపెంట్ వేదికగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, న్యాక్ వైస్ చైర్మన్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి చేస్తున్న కృషికి ఫలితం దక్కుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు విద్యార్థుల్లో స్కిల్ డెవల్మపెంట్ పెంపొందించాలనే లక్ష్యంతో ఇప్పటికే ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవల్మపెంట్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నది. అందులో భాగంగా హైదరాబాద్ వేదికగా,జిల్లాల్లో న్యాక్ ద్వారా శిక్షణ ఇవ్వడమే కాకుండా..100 శాతం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఎన్ఏసివైస్ ఛైర్మన్,మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు మంత్రి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. ఈ నేపథ్యంలోనే.. టీచర్స్ డే పురస్కరించుకొని న్యాక్ ట్రైనర్ స్నేహలతకు రాష్ట్ర పతి చేతుల మీదుగా జాతీయ అవార్డు రావడం పట్ల మంత్రి తన హర్షం వ్యక్తం చేశారు.మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ విభాగంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా శుక్రవారం ఢిల్లీలో జాతీయ ఉత్తమ టీచర్స్ అవార్డు అందుకున్న న్యాక్ ట్రైనర్ స్నేహలతకు ఫోన్ చేసి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఆమె న్యాక్ ద్వారా నిరుద్యోగ యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా, కరీంనగర్, జగిత్యాల పట్టణాల్లో నిరుద్యోగ యువతకు సర్టిఫికెట్ కోర్సులు, ఉద్యోగ అవకాశాలు కల్పించే వృత్తివిద్యా కోర్సులను అందిస్తూ, ఉత్తమ బోధన అందించేందుకు చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు దక్కిందని కొనియాడారు. దేశ వ్యాప్తంగా 13 మంది ఈ వార్డుకు ఎంపికైతే తెలంగాణ నుండి న్యాక్ ఇన్ స్ట్రక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న హన్మకొండకు చెందిన నక్క స్నేహలతకు అవార్డు రావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణం అన్నారు. నైపుణ్యాలకు ఉత్తమ వేదికగా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్ష న్ ను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్న మంత్రి, ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు దక్కడంతో న్యాక్ ఫ్యాకల్టీ,సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. స్నేహలతను ప్రోత్సహించిన న్యాక్ డైరెక్టర్ శాంతి శ్రీ ని మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. రాష్ట్ర పతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న స్నేహలతకు న్యాక్ డైరెక్టర్ జనరల్(డీజీ),ప్రభుత్వ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ అభినందనలు తెలిపారు.

# ఖేలో ఇండియా 8వ ఎడిషన్‌ను తెలంగాణకు కేటాయించాలి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 5 :** ఖేలో ఇండియా 8 వ ఎడిషన్‌ను తెలంగాణకు కేటాయించాలని, క్రీడల అభివృద్ధికి నిధులు కేటాయించాలని.. తెలంగాణ క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.. కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవియాను కోరారు.లిజ , క్రీడల అభివృద్ధికి నిధులు కేటాయించాలని.. తెలంగాణ క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.. కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవియాను కోరారు.లి శుక్రవారం నాడు మంత్రి వాకిటి శ్రీహరి ఢిల్లీలో మన్‌సుఖ్ మాండవియాతో ఆయన అధికారిక నివాసంలో సమావేశమయ్యారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "నేడు ఢిల్లీలో కేంద్ర క్రీడా శాఖ మంత్రితో సమావేశమయ్యి ఖేలో ఇండియా ఎనిమిదవ ఎడిషన్‌ను తెలంగాణకు కేటాయించాలని విజ్ఞప్తి చేశాము. ఇదివరకే ఈ అంశం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన్‌సుఖ్ మాండవియాను కలిసి విజ్ఞప్తి చేశారు. తాజాగా క్రీడల శాఖ మంత్రిగా నేను ఇవాళ కేంద్రమంత్రిని కలిసి వచ్చే సంవత్సరం ఖేలో ఇండియా క్రీడలను నిర్వహించడానికి తెలంగాణ అన్ని విధాలుగా అనువైన ప్రదేశం అని వారికి మరోసారి వివరించి వచ్చే సంవత్సరం ఖేలో ఇండియా ఎనిమిదవ ఎడిషన్ క్రీడలను తెలంగాణకు కేటాయించాలని విజ్ఞప్తి చేసాము. అలాగే.. తెలంగాణలోని హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్, వనపర్తి సహా ఇలా వివిధ జిల్లాల్లో ఉన్న క్రీడా పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు అమిత ప్రాముఖ్యతను ఇస్తూ రాష్ట్ర క్రీడా పాలసీ ని స్వయంగా పర్యవేక్షించి తయారు చేయించారు . స్టేడియాలు నిర్మించాలని పక్కా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అందుకు అనుగుణంగా.. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీని రూపొందించినట్టు కేంద్రమంత్రికి వివరించాం. నిధులు కావాలని కోరాం. మా విజ్ఞప్తులకు మన్‌సుఖ్ మాండవియా సానుకూలంగా స్పందించారు. 3 రోజుల షెడ్యూల్‌తో తెలంగాణకు వస్తామని చెప్పారు" అని మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి మాట్లాడుతూ.. "రాష్ట్రంలోని క్రీడా రంగానికి సంబంధించిన వివిధ పెండింగ్ పనుల గురించి కేంద్రమంత్రితో చర్చించాం. వనపర్తిలోని హాకీ అకాడమీలో మౌలిక సదుపాయాల కల్పన, స్పోర్ట్ స్కూల్స్‌లో టర్ఫ్ ఏర్పాటు, నల్గొండ, కరీంనగర్, మహబూబ్‌నగర్, జడ్చర్ల.. వంటి ప్రాంతాల్లోని స్పోర్ట్స్ స్కూల్స్‌లో ఎక్విప్‌మెంట్ కోసం ఫండ్స్ కావాలని కోరాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటి విషయంలో.. ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. అలాగే తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. దీనికి కూడా సహకరించాలని కోరాం. మా విజ్ఞప్తుల పట్ల కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవియా సానుకూలంగా స్పందించారు' అని శివసేన రెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి,క్రీడల సలహాదారు ఏ.పీ.జితేందర్ రెడ్డి,కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల, ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డా.గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## గణేష్ లడ్డును రూ.96వేలకు దక్కించుకున్న దానమ్మ లక్ష్మీ నారాయణరెడ్డి



**మేడ్చల్ – సెప్టెంబర్ 5: (నవభూమి ప్రతినిధి)** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కె.వి.రెడ్డి నగర్ కాలనీలో నెలకొల్పిన బొజ్జ గణపయ్యను ఈరోజు నిమర్జం చేయడం జరిగింది, అందులో భాగంగాగణేష్ లడ్డూను వేలం పాటలో 96000 లకు గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కి చెందిన దానమ్మ లక్ష్మీనారాయణ రెడ్డి దక్కించుకున్నారు.

## గణేష్ మండపాల వద్ద పూజలు - అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్ – సెప్టెంబర్ 5:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో శ్రీరామ్నగర్ కాలనీ, రావి నారాయణరెడ్డి నగర్ , న్యూ లాల్ బహదూర్ నగర్ , మహాదేవపురం లో పలు వినాయక మండపాలను దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత తదితర బిజెపి నాయకులు

## 108 నైవేద్యాలతో గణేశుడికి నివేదన

**మేడ్చల్– సెప్టెంబర్ 5: (నవభూమి ప్రతినిధి)** గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్ లోని రాఘవేంద్ర నగర్ కాలని లో భజరంగి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మహిళలు 108 ప్రసాదాలతో గణేశుడికి నివేదన చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం సైతం బజరంగీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బొజ్జ



గణపతి మండపంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 108 ప్రసాదాలతో గణేశుడికి నివేదన చేశారు. ఇందులో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. అనంతరం వినాయకుడి కి సామూహికంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగీ యూత్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బాత్రూమ్స్ శుభ్రంగా ఉంచండి.. పేషేంట్లను కాపాడండి

### మంత్రి దామోదర్ రాజనర్సింహ







**ఖైరతాబాద్ సెప్టెంబర్ 05 (నవభూమి ప్రతినిధి)** బాత్రూమ్స్ శుభ్రంగా ఉంచండి.. పెషేంట్లను కాపాడండి సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్‌కు సలహా ఇచ్చిన జగ్గారెడ్డి మెడికల్ కాలేజీ, జనరల్ ఆసుపత్రిని పది రోజులకోసారి ప్రైవేట్‌గా పరిశీలించాలని జగ్గారెడ్డికి సూచించిన మంత్రి దామోదర్ అందుతున్న సదుపాయాలు, ఇంకా అవసరాలు, లోపాలు ఈ అన్ని అంశాల గురించి రిపోర్ట్ ఇవ్వాలని సూచన .. పెషేంట్లను కాపాడండి సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ కు సలహా ఇచ్చిన జగ్గారెడ్డి మెడికల్ కాలేజీ, జనరల్ ఆసుపత్రిని పది రోజులకోసారి ప్రైవేట్‌గా పరిశీలించాలని జగ్గారెడ్డికి సూచించిన మంత్రి దామోదర్‌లి అందుతున్న సదుపాయాలు, ఇంకా అవసరాలు, లోపాలు ఈ అన్ని అంశాల గురించి రిపోర్ట్ ఇవ్వాలని సూచన నలభై ఏళ్ల క్రితం సంగారెడ్డి సూపరింటెండెంట్ గా పని చేసిన బల్బీర్ సింగ్ ప్రతి రోజూ టాయిలెట్స్ పరిశీలించాకే రోగుల వద్దకు వెళ్ళేవారని చెప్పిన జగ్గారెడ్డిఇదే పద్ధతి ఇప్పుడూ పాటిస్తే రోగులకు ఇన్ఫెక్షన్స్ రావని ప్రస్తుత సూపరింటెండెంట్ కు సూచించిన జగ్గారెడ్డిపది రోజులకోసారి మెడికల్ కాలేజీ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేట్ గా పరిశీలన చేసి, తనకు రిపోర్ట్ ఇవ్వాలని జగ్గారెడ్డి కి సూచించిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ నూతన భవనాలు, హాస్టల్ బిల్డింగ్స్, క్రిటికల్ కేర్ యూనిట్స్ ప్రారంభోత్సవం సందర్భంగా క్రిటికల్ కేర్ యూనిట్ ని పరిశీలించి, సూపరింటెండెంట్, డాక్టర్స్ తో మాట్లాడిన జగ్గారెడ్డి40 ఏళ్ల క్రితం బల్బీర్ సింగ్ యాదవ్ అని సూపరింటెండెంట్ ఎంతో నిబద్ధతతో పని చేసే వారని గుర్తు చేశారు. ఆయన ప్రతి రోజూ హాస్పటల్ కి రాగానే ముందుగా టాయిలెట్స్ ని పరిశీలించే వారని చెప్పారు. ఆ తర్వాతే రోగులను పరీక్షించేందుకు వెళ్లేవారని వివరించారు.ఆసుపత్రిలో టాయిలెట్స్ శుభ్రంగా ఉండడంవల్ల రోగులు వారి సహాయకులకు చరిత్ర ఇన్ఫెక్షన్స్ సోకకుండా జాగ్రత్తలు తీసుకునే వారన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓపీ అయిపోయేదాకా, వార్డుల్లోనే తిరిగేవారన్నారు. ఆ తర్వాతే తన ఆఫీసుకి వెళ్లేవారని తెలిపారు.ఇప్పుడు కూడా ఇదే పద్ధతిని పాటిస్తే రోగులకు ప్రయోజనం దక్కుతుందని సూపరింటెండెంట్ తో పాటు డాక్టర్లకు సూచించిన జగ్గారెడ్డి.గతంలో సూపరింటెండెంట్ గా పని చేసిన అనిల్ కుమార్ అలాగే చేసే వారిని ఈ సందర్భంగా డాక్టర్లు జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. డాక్టర్ అనిల్ కుమార్ ను బాత్రూం సూపరింటెండెంట్ అని పిలుస్తుంటామని సరదాగా జగ్గారెడ్డికి వివరించారు.బల్బీర్ సింగ్ సుపరిండెంట్‌గా ఉన్న సమయం లో ఎన్నో క్రిటికల్ కేసులను హైదరాబాద్ పంపకుండా ఇక్కడే ట్రీట్మెంట్ చేసేవాడని జగ్గారెడ్డి గుర్తు చేసుకున్నారుగతం లో ఒక వ్యక్తి పై జరిగిన మర్డర్ అటెంప్ట్ లో సదరు వ్యక్తి పేగులు మొత్తం బయటికి వచ్చిన సందర్భం లో నా ప్రోద్భలం తో డాక్టర్ బల్బిర్ సింగ్ నేతృత్వంలో ఆపరేషన్ చేసి తనను బతికించిన విషయాన్ని డాక్టర్ల తో జగ్గారెడ్డి గుర్తు చేసుకున్నారు.ఏదైనా క్రిటికల్ కేసులు ఉన్నప్పుడు సదరు పేషంట్ల బంధువులు గొడవ చేస్తారని డాక్టర్లు చికిత్స చేయడానికి భయపడేవారని, ఆ సమయంలో తనకు సంబంధించిన వ్యక్తులను డాక్టర్ల కు రక్షణ గా ఉంచేవాడినని జగ్గారెడ్డి గుర్తు చేసుకున్నారు పది రోజులకోసారి మెడికల్ కాలేజీతో పాటు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ప్రైవేటుగా పరిశీలన చేసి, తనకు రిపోర్ట్ ఇవ్వాలని జగ్గారెడ్డిని కోరిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.మెడికల్ కాలేజీ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందుతున్న సేవలు, ఇంకా అవసరమైన సదుపాయాలు, లోపాలు, తదితర అంశాల గురించి తనకు సమాచారం ఇవ్వాలన్నారు.మెడికల్ కాలేజీ బిల్డింగ్స్, క్రిటికల్ కేర్ యూనిట్స్ ప్రారంభోత్సవం సందర్భంగా.. అందరినీ పలకరిస్తూ, సమస్యలు అడిగి తెలుసుకున్న జగ్గారెడ్డి

## గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, కార్పొరేటర్లు





**కుత్బుల్లాపూర్ – సెప్టెంబర్ 5:(నవభూమి ప్రతినిధి)** గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 7వ డివిజన్ లో 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ , మాజీ కార్పొరేటర్లు రఘూవేంద్ర రావు, బాలాజీ నాయక్, రావి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత వారు ప్రత్యేక పూజతోపాటుగాఅన్నప్రసాధన వితరణ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్టాలిన్ రెడ్డి , మంజునాథ్, సంబశివా రెడ్డి, దివాకర్ రెడ్డి, 191 ఎన్టీఆర్ నగర్ ప్రెసిడెంట్ రాజేష్ రామ్, వైస్ ప్రెసిడెంట్ లు పవన్, నర్సింహా నాయక్, దత్తు, అచ్చుత్, జనరల్ సెక్రటరీ పగడాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కె.వి మోహన్, జాయింట్ సెక్రటరీ లు ఉపేందర్,నర్సింహా,మహిళా అధ్యక్షురాలు శోభరణి మాజీ ప్రెసిడెంట్ కృష్ణ, కాలనీ వాసులు మల్లారెడి, పూర్ణ, మధు ,సతి రెడ్డి, నాగి రెడ్డి, నర్సింహా, శేఖర్ చిన్ను శేఖర్ మల్లేష్ ఆనంద్ కొండబాబు రాజు నవీన్ వెంకటేష్ యాదవ్, నరసింహ యాదవ్,పాండు,చారి,లోకేష్,జితేందర్, జితేందర్ రామ్, మహేందర్ నాయక్,చారి,కాంతారెడ్డి శేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## తలేసేమియా రక్తదానం శిబిరాన్ని ప్రారంభించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్







మేడ్చల్ - సెప్టెంబర్ 5:(నవభూమి ప్రతినిధి)- మహ్మద్. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం పుట్టినరోజు సందర్భంగా ఇన్సాన్ ఫౌండేషన్, తెలంగాణ పిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ మహమ్మద్ ఉస్మాన్ ఖాన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు తల సేమియా పేషంట్లకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్పిరోజ్ ఖాన్ల సుజాత గ సునీత మహేందర్ రెడ్డి హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబుద్దిన్, ఏఐసీసీ నాయకులు భాసిత్మహ్మద్ అబ్దుల్ ఖయ్యూం, ఘట్కేసర్ మున్సిపల్ ఉపాధ్యక్షులు వాజిద్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ యద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు



ఉప్పల్ -నవభూమి: ఉప్పల్ బుర్జుల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి గణనాధుని ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై కురవాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మిత్ర ఫ్రెండ్స్ రెడ్డి దేవేందర్ రెడ్డి మరియు పవనపుత్ర ఫ్రెండ్స్ సభ్యులు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. మండప కమిటీ సభ్యులు, స్థానిక యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొని గణనాధుని ఆశీస్సులు పొందారు.

## దాతల సహకారంతో వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం

కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 5:(నవభూమి ప్రతినిధి) హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్టర్యంలోశుక్రవారం నాడు దాతల సహకారంతో వైద్య విద్యార్థి సుగాలి సంతోష్ నాయక్ కి 17,000/- రూ ఆర్థిక సహాయం అందజేసినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్తెలిపారు. దాతలుశ్రీనివాస్ , అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, విద్యుత్ శాఖ వారు 15,000/- రూపాయలు, కాగినేని శివలింగప్ప, షిఖర్స్ ఇంజనీరింగ్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ వారు 2000/- రూ వైద్య విద్యార్థి సంతోష్ నాయక్ కి మొత్తం 17 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని దాతలు శ్రీనివాస్ , శివలింగప్ప చేతుల మీదుగా చెక్కును అందజే శ్రీ సత్యసాయి జిల్లా, పెనుగొండ పట్టణానికి చెందిన రవి నాయక్ వృత్తి డ్రైవర్ పనిచేస్తూ ఇద్దరు పిల్లలను చదివిస్తున్నాడు. ఈ ఏడాది జరిగిన నీట్ లో సుగాలి సంతోష్ నాయక్ 416 మార్కులు సాధించి నెల్లూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటును సంపాదించాడు. పెద్ద కుమారుడు డానియల్ఎంబిబిఎస్ చిత్తూరులో చదువుతున్నాడు., రెండో కుమారుడు సంతోష్ నెల్లూరు మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. తండ్రి ఇద్దరు వైద్య విద్యార్థులకు చదివించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న కుటుంబానికి ఆసరాగా నిలబడి దాతల సహకారంతో ఆర్థిక సహాయాన్ని




అందజేశాము. శ్రీనివాస్ కి శివలింగప్ప కి ప్రత్యేక కృతజ్ఞతలు. ట్రస్టు ద్వారా మొదటి కుమారుడు డానియల్ కి మొదటి సంవత్సరం నుంచి ఆర్థిక సహాయం అందిస్తూ వస్తున్నాము. ఇప్పుడు రెండో కుమారుడు సంతోష్ కి ప్రతి సంవత్సరం ట్రస్టు ద్వారా ఈ ఇద్దరి వైద్య విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు.

# అన్ని మతాలను గౌరవిస్తాం

### ఖైరతాబాద్ మహాగణపతికి సీఎం పూజలు






హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 5: ఖైరతాబాద్ గణపతి ఉత్సవాలు 71 ఏండ్లు పూర్తి చేసుకుంది దేశంలోనే గణేశ్ ఉత్సవాలంటే ఖైరతాబాద్ గణపతి అని చర్చించుకునేలా ఉత్సవాలను నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీని అభినందిస్తున్నా దేశంలో ఏ రాష్ట్రంలో, ఏ నగరంలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వలేదు కానీ మన రాష్ట్రంలో గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ అందించింది భక్తితో ఉత్సవాలు నిర్వహించుకునే అవకాశం కల్పించాం ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకుంటూ అధికారులను సమన్వయం చేస్తూ పరిష్కరించుకుంటూ ఉత్సవాలకు ఆటంకం కలగకుండా చూశాం అన్ని మతాలను గౌరవిస్తూ హైదరాబాద్ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. నిమజ్జనాలకు ఇబ్బంది కలగకుండా ట్యాంక్ బండ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ఏర్పాట్లు చేశాం భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

## ఎంపీ వద్దిరాజు ధర్మపత్ని విజయలక్ష్మీ, కూతురు గంగాభవాని, కుమారుడు నిఖిల్ చంద్రలు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 5 : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధర్మపత్ని విజయలక్ష్మీ, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని, కుమారుడు నిఖిల్ చంద్రలు విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసం వద్ద వీఆర్సీ యూత్ అసోసియేషన్ సభ్యులు గణనాథుడిని ప్రతిష్ఠించి నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నిమజ్జనానికి బయలుదేరడానికి ముందు వినాయకుడికి శుక్రవారం విజయలక్ష్మీ, నిఖిల్ చంద్రలు పూలమాల వేసి,హారతినిచ్చి గోత్ర నామంతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గంగాభవాని తన కుమారులు సౌరవ్,సనవ్ లతో కలిసి గణనాథుడికి కొబ్బరికాయలు కొట్టి గోత్ర నామంతో ప్రత్యేక పూజలు చేశారు .వేద పండితులు వారికి ఆశీర్వచనాలు పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. వీఆర్సీ యూత్ అసోసియేషన్ సభ్యులు ముద్దంగుల కృష్ణ,గగులోతు నవీన్ నాయక్,యరగాని పృథ్వీ గౌడ్,ముకుంద అనిల్ పటేల్,అనంతుల శ్రీనివాస్ గౌడ్, మల్యాల శేఖర్, నాగిరెడ్డి, ముకరా దుర్గాప్రసాద్, దండు రాజు





ధూదిగామ సాత్విక్,జ్యోతి, సంతోష్ విజయలక్ష్మీ, గంగాభవాని, నిఖిల్ చంద్ర, స్థానిక ప్రముఖులను శాలువాలతో సత్కరించి వినాయకుడి చిత్రపటాలను బహుకరించారు. వీఆర్సీ యూత్ అసోసియేషన్ సభ్యులు అందజేసిన విఘ్నేశ్వరుడి లడ్డూ ప్రసాదాన్ని నిఖిల్ చంద్ర భక్తిప్రపత్తులతో స్వీకరించి తలపై పెట్టుకుని తన నివాసంలోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వీఆర్సీ యూత్ అసోసియేషన్ సభ్యులు"జై గణేశ జైజై గణేశ" అంటూ నినాదాలు చేశారు

# శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు





**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 5:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం, 132 డివిజన్, నిర్వహిస్తున్న శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో శ్రీ గాయత్రీ నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ పార్ట్ 2, కళా అచ్యుత వర్ధన్, విజయ భాస్కర్, శివారావ్ ఆధ్వర్యంలో గణేష్ పూజ అన్నదాన%శ్రీ% కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులు. ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా శ్రీ గణపతి ప్రతిష్ట పూజాకార్యక్రమంనిర్వహించబడింది. పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, కాళీ నాగేష్, కాలే గణేష్ పెద్ద ఎత్తున భక్తులు కాలనీవాసులు స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీ గణపతి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 5:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్, బాపునగర్ కాలనీవాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గణపతి పూజలో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గోని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వల్లభాయ్ పటేల్ నగర్, బాపునగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యేగారికిశాలువాతోసత్కారించి.చిరు జ్ఞాపకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 128 డివిజన్ ప్రెసిడెంట్ పండరి, రామిరెడ్డి,131 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య ముదిరాజ్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బంటు నరేష్, రాము, మనోహర్, ప్రతాపరెడ్డి, మాణిక్య రెడ్డి, యాదగిరి, మధుసూదన్, నరేందర్ రెడ్డి, సాయి ప్రతాప్, వినయ్, విష్ణు ఆది, రామకృష్ణ, హర్ష, నూతన్, గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మ గుడికి ఘనంగా పంచా అమృతాభిషేకం

**పాల్వంచ టౌన్ సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం(పెద్దమ్మగుడి)లోశుక్రవారం దేవస్థాన కార్యనిర్వాణాధికారి ఎన్. రజినీ కుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచా అమృతములతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళ తాళాలకు దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద నుండి అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించిన అనంతరం దేవాలయం లోని అమ్మవారి మూలవిరాట్‌కు పంచా అమృతాలతో అభిషేకం, పంచ హారతులు, నీరాజనం మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు.

## నూతన దంపతులు జయా - చైతన్య రెడ్డిలను ఆశీర్వదించిన

# హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**ఖైరతాబాద్ సెప్టెంబర్ 05 (నవభూమి ప్రతినిధి)–** సంగారెడ్డిలోని ఇంటికి వచ్చి కొత్త బట్టలు పెట్టి ఆశీర్వదించిన దత్తాత్రేయ సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అడిగి మరీ ఆయన కోటాలో నిర్మలకు కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇచ్చారు.దత్తాత్రేయ కు వివరించిన జగ్గారెడ్డితాను రాసిన 'ప్రజల కథే నా ఆత్మకథ ' పుస్తకాన్ని జగ్గారెడ్డికి అందించిన దత్తాత్రేయ అక్టోబర్ 3న హైదరాబాద్‌లో జరిగే అలయ్ బలయ్ కార్యక్రమానికి జగ్గారెడ్డిని ఆహ్వానించిన మాజీ గవర్నర్ మాజీ గవర్నర్ దత్తాత్రేయ, జగ్గారెడ్డి మధ్య ఆసక్తికర సంభాషణ.దత్తాత్రేయతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న జగ్గారెడ్డిపార్టీలకతీతంగా మీరు ఏవిధంగానైతే మీరు సేవలు చేశారో మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకొని నేను మీలాగే పార్టీలకతీతంగా సేవ చేస్తున్నానని దత్తాత్రేయ కు తెలిపినజగ్గారెడ్డిఆరోజుల్లో పనికోసం తన వద్దకు వచ్చే వారికి దత్తాత్రేయ చిట్టీ రాసిచ్చేవారనీ , పని పూర్తయిందా ? లేదా? అన్న విషయాన్ని సైతం వాకబు చేసేవారని జగ్గారెడ్డి గుర్తు చేశారు.తానూ దత్తాత్రేయ నుండి కొన్ని విషయాలను నేర్చుకున్నాననీ ఆయన స్ఫూర్తి తో ప్రజా సేవ చేస్తున్నానని జగ్గారెడ్డి దత్తాత్రేయకు వివరించారు. లాలాగూడ రామాలయంలో దత్తాత్రేయ సమక్షంలోనే తన పెళ్లి జరిగిందని జగ్గారెడ్డి గుర్తు చేశారు. గత ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మీరు పార్టీ కోసం ఎంతో పనిచేశారన్నారు. మీకు నియోజకవర్గం లో ప్రోటోకాల్ ఉండాలని, సీఎంగా తన కోటాలో నా భార్య నిర్మల కు కార్పొరేషన్ చైర్మెన్ ఇస్తానని



అన్నారుఈ పదవి సీఎంగా నా కోటాలో ఇస్తున్నానని, రాహుల్ గాంధీ కి కూడా ఇదే విషయం చెబుతానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని దత్తాత్రేయ కు వివరించిన జగ్గారెడ్డి.టీజిఐఐసి చైర్మెన్ ఇవ్వాలని తాను అడిగానని, అడిగిన విధంగానే సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చాడని జగ్గారెడ్డి దత్తాత్రేయ కు తెలిపారు. ఆరోజుల్లో నలభై ఏళ్ల క్రితం దత్తాత్రేయతో కలిసి పనిచేసిన పన్యాల ప్రభాకర్, బిహెచ్ఈఎల్ అంజయ్య, మిఠాయి నారాయణ, మిఠాయి వీరన్న, రెడ్డి పల్లి విఠల్ గౌడ్, బెస్త నర్సింగ్, తోపాజి అనంత్ కిషన్ తదితరుల జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు

## ఊదరగొట్టే మాటలు చెబుతూ కాలం వెళ్ళదీస్తూ

# నిరుద్యోగులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్

- **నవభారత నిర్మాణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేష్ బాలస్వామి**

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 5 :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు నిరుద్యోగుల పైన వారికి స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం అత్యంత బాధాకరం. వారు అధికారంలోకి వచ్చి 100 రోజులు లోపే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి హామీ ఇచ్చారు. కానీ ఆ హామీని పక్కనపెట్టి నిరుద్యోగులకు ఎలాంటి మేలు చేయకుండా నిరుద్యోగులను అసలు వాళ్ళు నిరుద్యోగులు కాదు రాజకీయ పార్టీ రాజకీయ లబ్ధికోసం వాళ్ళు చేస్తున్నారని చెప్పి వారిపై నిందలు వేయడం వారి మోసానికి పరాకాష్ట . అసెంబ్లీకి సాక్షిగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు ఆ జాబ్ క్యాలెండర్ ప్రకారం గా జాబ్ షెడ్యూల్ ఇవ్వలేకపోవడానికి కారణం ఏమిటి డిప్యూటీ సీఎం స్థాయిలో ఉండి



ప్రకటించిన క్యాలెండర్ కి అర్థమే లేనప్పుడు కాంగ్రెస్ పార్టీని ఎందుకు నమ్మాలి ? అయినా మేము గొంతమ్మ కోరికలేం కోరడం రెండు లక్షల ఉద్యోగాల పైన మీ ప్రణాళిక ఏంటి అని చెబుతూనే ప్రస్తుతం ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 53000 ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ప్రకటించాలని చెప్పి మేము డిమాండ్ చేస్తున్నాం. 53 వేల ఉద్యోగాలకు ఎలాంటి లిటిగేషన్స్ లేవు కాబట్టి తక్షణమే వీటికి సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల చేసి ఈ ఉద్యోగాల భర్తీ కొరకు మీరు ప్రయత్నం చేయాలి. నిరుద్యోగులకు మీరు అండగా నిలవాలి లేకుంటే నిరుద్యోగుల సాక్షిగా మరో ఉద్యమాన్ని తెలంగాణలో మీరు చూస్తారు అని చెప్పి కూడా హెచ్చరిస్తున్నాం

## అతివలతో పాటు అందరినీ ఆకట్టుకునేలా

# పీజే జ్యువెలర్స్ దినదినాభివృద్ధి చెందాలి

- **బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మల్లారెడ్డి**



**కుత్బుల్లాపూర్ - సెప్టెంబర్ 5:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి జాతీయ రహదారిలో నూతనంగఏర్పాటుచేసిన యపీజే జ్యువెలర్స్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఆధునిక డిజైన్లతో అతివలతో పాటు అందరినీ ఆకట్టుకునేలా పీజే జ్యువెలర్స్ మంచి పేరు సంపాదించాలని,దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో





మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్ రెడ్డి, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, డప్పు కిరణ్, నాయకులు, శ్యామ్, యాదగిరి, నిర్వాహకులు పద్మజ, పవన్ కుమార్, స్వప్న, నవీన్ కుమార్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ మా లక్ష్యం

■ యువ తెలంగాణ ప్రపంచంతో పోటీ పడుతుంది

■ విద్యారంగంపై ఊహించని రీతిలో పెట్టుబడులు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 5 :** ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలంగాణ రైజింగ్- 2047, మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ యువ రాష్ట్రం వేగంగా పరుగులు తీస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో మోతిలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్ ప్రారంభోత్సవం అనంతరం ప్రసంగించారు. యువ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడుతుంది రాష్ట్ర అభివృద్ధికి విద్యార్థులు సహకరించాలని డిప్యూటీ సీఎం కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ఎవరు ఊహించని రీతిలో పెట్టుబడులు పెడుతుందని తెలిపారు. విద్య పై పెట్టుబడి రాష్ట్ర నిర్మాణానికి ఉపయోగపడుతుందని ప్రజా ప్రభుత్వం సంపూర్ణంగా భావిస్తుందని వివరించారు. రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను పూర్తి గా ఉచితంగా అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభిస్తున్నాం అన్నారు. 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్ల పెట్టుబడితో ఒక్కో పాఠశాల నిర్మిస్తున్నాం, రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 104 పాఠశాలల నిర్మాణం ప్రారంభించినట్లు వివరించారు. విద్యార్థులు కళాశాల బయటికి వెళ్ళగానే ఉద్యోగం పొందేలా స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ రూపొందించి అమలు చేస్తున్నట్టు తెలిపారు. స్కిల్ యూనివర్సిటీలో సిలబస్ ఎలా ఉండాలి అనేది పారిశ్రామికవేత్తలతో మాట్లాడి డిజైన్ చేసినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న చాకలి ఐలమ్మ పేరిట మహిళా యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 500 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఆనంద్ మహీంద్రా వంటి దిగ్గజాన్ని చైర్మన్ గా నియమించి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ఐ ఎస్ బి నిర్వాహకులు స్కిల్ యూనివర్సిటీని, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ను సందర్శించి వాటికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం కోరారు. అవి ప్రారంభ దశలో ఉన్నందున ఇప్పుడు ఐ ఎస్ బి నుంచి సూచనలు అందితే అది రాష్ట్ర భవిష్యత్తుకు ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఐ ఎస్ బి విద్యార్థులు గొప్ప అదృష్టవంతులు ఒక్కో తరగతి గది 1.50 కోట్ల నుంచి రెండు కోట్ల వరకు వెచ్చించి నిర్మించారు. తాను ఒకటి నుంచి ఐదో తరగతి వరకు సింగిల్ టీచర్ ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంలో చదువుకున్నానని, రాసుకునేందుకు పలకలు కూడా లేక పోవడంతో మా గురువులు ఇసుక పైనే అక్షరాలు దిద్దిన సందర్భాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. గురుపూజ దినోత్సవం రోజు ఐ ఎస్ బి వంటి గొప్ప విద్యాలయంలో ఎగ్జిక్యూటివ్ సెంటర్ ప్రారంభించుకోవడం అభినందనీయం అన్నారు. తాను ఈ స్థానానికి రావడానికి కృషి చేసిన గురువర్యులందరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో, ఆశయాలు మరియు ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచే మోతీలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం తనకు గౌరవంగా, సంతోషంగా ఉంది అన్నారు. ఈ రోజు మనం కేవలం దాతృత్వాన్ని కాదు, దానిని మించే ఒక భావాన్ని సాక్షాత్కరిస్తున్నాం అన్నారు.. మోతీలాల్ ఓస్వాల్ ఫౌండేషన్ ఇచ్చిన సహకారం ఒక విరాళం మాత్రమే కాదు, అది జ్ఞానం, నాయకత్వం, మన సమిష్టి భవిష్యత్తుపై ఉంచిన విశ్వాసానికి ప్రతీక అన్నారు. మనం తరచూ ప్రభుత్వాలు రోడ్లు కడతాయి అంటాం, కానీ దూరదృష్టి ఉన్న దాతృత్వం మాత్రం నేర్చుకునే ద్వారాలను నిర్మిస్తుంది. అలాంటి ద్వారం మన ముందుకు తెరిచినందుకు మోతీలాల్ ఓస్వాల్ కు ధన్యవాదాలు తెలిపారు. అనేది అలాంటి ద్వారాల ప్రభావానికి సజీవ సాక్ష్యం. వయస్సులో చిన్నదే అయినా, ఖ్యాతిలో విశిష్ట స్థానంలో నిలిచింది. ఇది ప్రపంచ స్థాయిని, స్థానిక సందర్భాన్ని సమన్వయం చేసిందనీ వివరించారు. ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ అనేది అక్షరాభ్యాసం కాదు, అది నమ్మకాన్ని పదును పెట్టడం, ప్రతిసారి నేర్చుకుంటూ అమలు చేసే చక్రాన్ని ఆపకుండా ఉంచడం అన్నారు. ఇక్కడికి వచ్చే నాయకులు కేవలం సమకాలీనంగా ఉండరు, చాలా సార్లు వారు కొత్త దిశను చూపిస్తారు అన్నారు. గత ఒక్క సంవత్సరంలోనే దాదాపు 200 ప్రోగ్రాముల ద్వారా 6,000 మందికి పైగా ప్రొఫెషనల్స్‌ను శిక్షణ ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నీ ఒక విద్యాసంస్థ గానే కాదు, భాగస్వామి గా చూస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య అధికారులకు శిక్షణ ఇవ్వడం నుండి, చేతివృత్తులు, ఎన్నికలు లేదా మెట్రో రైలు వంటి రంగాలపై స్వతంత్ర అధ్యయనాలు నిర్వహించడం వరకు, తన పరిశోధన ద్వారా విధానాలను ఎలా మలచవచ్చో చూపిందనీ తెలిపారు. ముఖ్యంగా, సెంటర్ ఫర్ అనలిటికల్ ఫైనాన్స్ మాతో కలిసి "తెలంగాణ రైజింగ్ 2047" విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో భాగస్వామ్యం అవుతోంది, ఎమూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు మా ప్రయాణం. విధానాన్ని హామీగా, హామీని పురోగతిగా మార్చుకుంటూ ముందుకు సాగుతున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు.

ఇవాళ మనం విఘాతం సాధారణం అయ్యిన కాలంలో జీవిస్తున్నాం, డిజిటలైజేషన్, సస్టైనబిలిటీ, సమానమైన వృద్ధి. ఇవి ఏవీ ఒంటరిగా పరిష్కరించలేం అన్నారు. ప్రభుత్వం విధానాన్ని, దృష్టిని ఇస్తుంది, పరిశ్రమ వనరులు, అమలు ఇస్తుంది, విద్యాసంస్థలు జ్ఞానం, పరిశోధన ఇస్తాయి, ఈ మూడూ కలిసినప్పుడు మాత్రమే నిజమైన పరివర్తన సాధ్యం అవుతుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకే ఈ కొత్త ఎగ్జిక్యూటివ్ సెంటర్ ఒక భవనం మాత్రమే కాదు, ఇది క్లాస్‌రూమ్‌లు, బోర్డు రూమ్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు కలిసే ఒక కుళాయిలా మారి, ఆలోచనలను పరిష్కారాలుగా మలిచే స్థలం అవుతుందనీ విశ్వాసం వ్యక్తం చేశారు. తదుపరి దశాబ్దం భారతదేశానికి నిర్ణాయకం. తెలంగాణ వంటి సంస్థలతో, యంగ్ ఇండియా వంటి కార్యక్రమాలతో మార్పులో భాగమవడమే కాకుండా, దానికి నాయకత్వం వహించాలని సంకల్పించిందన్నారు. దాదాపు 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ సెంటర్, లెక్చర్ హాల్స్, చర్చా స్థలాలు, మౌనంగా ఆలోచించడానికి మూలలు, ఆ ఆశయానికి ఓ నంగరంలా నిలుస్తుందన్నారు. ఈ సెంటర్‌ను ప్రారంభిస్తున్న సందర్భంలో, సహకారం అనే కొత్త యుగాన్ని కూడా ప్రారంభిద్దాం, రాష్ట్రం, విద్యాసంస్థలు, పరిశ్రమ కలిసి భారతదేశ భవిష్యత్తును మలచే మార్గంలో పయనిద్దాం అని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ దారిలో ధృఢ నిశ్చయంతో నడుస్తుందనీ తెలిపారు. విద్య అనేది కేవలం ప్రొఫెషనల్స్ తయారు చేయడమే కాకుండా, సమాజం కోసం, మానవత్వం కోసం నాయకులను తీర్చిదిద్దాలన్నది మా ప్రజా ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు.

ఈ సెంటర్ భవిష్యత్ తరాలకు దిక్సూచి ఇలా మారి, వారిని అగ్రగామిత్వం, సమానత్వం, ఆవిష్కరణల వైపు దారి చూపాలని కోరు కుంటున్నాను అన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ ఇప్పటికే ప్రారంభమై, తొలి సంవత్సరంలోనే వందలాది విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది. 2025 నాటికి దాని శాశ్వత కాంపస్ "ఫ్యూచర్ సిటీ"లో ఏర్పడుతుంది. అలాగే, మొదటి దశలో 58 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, ?11,000 కోట్లకు పైగా పెట్టుబడితో, విద్యార్థులను సమగ్రంగా తీర్చిదిద్దడానికి, అకాడమిక్ నుంచి పోటీ పరీక్షల వరకు నిర్మితమవుతున్నాయి. మీ సహకారంయమార్గదర్శకత్వం, నిధులు లేదా భాగస్వామ్యం రూపంలో వాటి ప్రభావాన్ని మరింత పెంచి, ఈ రోజు మనం జరుపుకుంటున్న రాష్ట్రనిర్మాణం భావనను మరింత విస్తరించగలదనీ డిప్యూటీ సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సెంటర్ మనకు ఒక సత్యాన్ని గుర్తు చేస్తుంది, ఎంత సీనియర్ అయినా నేర్చుకోవడం ఆగదు.

కొన్నిసార్లు, ఉత్తమ నాయకులు అంటే ఉత్తమ విద్యార్థులే అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ సెంటర్ కేవలం లు, లు మాత్రమే కాకుండా భారతదేశం గర్వపడేలా సమస్యలకు పరిష్కారాలు కనుగొనే వ్యక్తులను తయారు చేయాలి అన్నారు. నేర్చుకోవడం ఎప్పటికీ ముగియదని మనకు గుర్తు చేస్తే, తాను కూడా ఐ ఎస్ బి లో విద్యార్థిగా అడ్మిషన్ తీసుకోవాలని భావిస్తున్నానని డీన్ మదన్ గమనించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం నేర్చుకోవడానికి ఇష్టపడతారని, రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు లో ఐదు రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయాలని నిర్వాహకులను డిప్యూటీ సీఎం కోరారు. కార్యక్రమంలో మోతిలాల్ ఓస్వాల్ డీన్ మదన్ పిల్లుట్ల, ప్రభాత్ సిన్హా, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.






## వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు, అన్నప్రసాదం వితరణ


### చిల్కానగర్‌లో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్



**ఉప్పల్ -నవభూమి :** ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్‌లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ప్రతి వీధి, కాలనీ, బస్తీ గణనాథుల హర్షోల్లాసాలతో నిండిపోయింది. భక్తులు ఆధ్యాత్మిక ఉత్సాహంతో గణనాథుని దర్శించుకుంటూ, భజనలతో, హారతులతో మండపాలను కళకళలాడిస్తున్నారు. ఈ సందర్భంగా చిల్కానగర్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పలు కాలనీల్లోని గణనాథులను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బీరప్ప గడ్డ, అన్నపూర్ణ కాలనీ, గణేష్ నగర్, బీరప్ప గడ్డ మస్జిద్ వెనుక వీధి, ఆనంద్ నగర్, వెంకటేశ్వర కాలనీ, చిల్కానగర్ గుట్టలో ఏర్పాటు చేసిన గణనాథుల వద్ద భక్తులతో కలిసి మంత్రోచ్ఛారణల నడుమ పూజలు నిర్వహించారు. తరువాత భక్తులకు అన్నప్రసాదాన్ని స్వయంగా వితరణ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, "వినాయక నవరాత్రులు ప్రజల్లో ఏకతా, ఐక్యత, భక్తి, భ్రాతృత్వాన్ని పెంపొందించే వేడుకలు. ప్రతి ఇంటికి ఆనందం, అభివృద్ధి కలగాలని గణనాథుని ప్రార్థిస్తున్నాను" అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మహమూద్, ఫోటో బాలు, బింగి శ్రీనివాస్, శ్యామ్, బాలు బంటి తదితరులు పాల్గొన్నారు. వినాయక మండపాల వద్ద భక్తులు గణపతి బప్పా మోరియా నినాదాలతో ఉత్సవాలను మరింత వైభవంగా మార్చారు.

## ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు: మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్

### విద్య వివేకాన్ని ఇస్తుంది వివేకం ద్వారా విత్తం లభిస్తుంది. వివేకవంతులైన విజ్ఞానవంతులు ఈ దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడతారు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 5 :** అని ప్రబోధించిన లిమహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకున్న సాహు మహారాజ్ బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి విద్యను అభ్యసించుటకు తోడ్పాటు అందించడం వలన రాజ్యాంగం ద్వారా కుల వర్గ లింగ మత బేధాలు లేకుండా అన్ని వర్గాల వారికి విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించారని తెలిపారు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి ఆశయాల సాధనలో కృషి చేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఆచార్యులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలులి. ఆయన పేర్కొన్నారు

## జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జర్మనీకి చెందిన కంపెనీ చైర్మన్ సీఈవో జార్జ్ చాన్ ప్రతినిధి బృందం





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 5 :** తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్ ను ప్రారంభించడానికి ఆసక్తి చూపుతున్న జర్మన్ కంపెనీ తెలంగాణలో మెడికల్ ఎక్విప్ మెంట్ ఉత్పత్తి యూనిట్ ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపిన సీఎం అనువైన స్థలం, ఇతర అంశాలకు సంబంధించి అధ్యయనం చేసి రిపోర్టు అందించాలని అధికారులకు సూచించిన సీఎం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ ఎక్విప్ మెంట్ తో పాటు, క్యాన్సర్ చికిత్సకు ఉపయోగపడే రేడియేషన్ సెంటర్స్ ను ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరిన సీఎం

## తులిసివనం అపార్ట్‌మెంట్స్‌లో గణేష్ మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గాంధీ

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం

**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 5 :** ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ గురువారం స్థానిక 124వ డివిజన్ ఆల్విన్ కాలనీలోని తులిసివనం అపార్ట్‌మెంట్స్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి విచ్చేసిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు, గణేష్ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు నివసించే గేటెడ్ కమ్యూనిటీలలో మట్టి విగ్రహాలను పూజించి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం గొప్ప విషయమని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, జిల్లా గణేష్, ముత్తు కృష్ణ, శంకర్, అరుణ్, హరి కిషోర్, అశోక్ చక్రవర్తి, ఈశ్వర్ రెడ్డి, రాజేశ్వర్, పిఎస్ఎన్ రావు, కిరణ్, రజిని, మమత తదితరులు పాల్గొన్నారు.





## వచ్చే 20 రోజులు రోజుకు 10,000 మెట్రిక్ టన్నుల చొప్పున రాష్ట్రానికి సరఫరా చేయాల్సిందిగా కేంద్రాన్ని గట్టిగా కోరాము - మంత్రి తుమ్మల

- యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు
- నేడు రాష్ట్రానికి చేరిన 11,181 మెట్రిక్ టన్నుల యూరియా -రేపు మరో 9039 మెట్రిక్ టన్నులు
- మంత్రి తుమ్మల - సెప్టెంబర్ నెలలో గత 4 రోజులలో రాష్ట్రానికి 28,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 5 :** రాష్ట్ర వ్యాప్తంగా యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రైతులకు ఎరువులు సులభంగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇప్పటికే కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా చేపట్టిన పంపిణీ విధానం సత్ఫలితాలు ఇస్తుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మండలానికి ఒకటి లేదా రెండు మాత్రమే ఉన్న ప్రాంతాలలో రైతు వేదికలను వాడుకొని గ్రామాల వారీగా, పాస్ పుస్తకాల ఆధారంగా ఒక రోజు ముందుగానే గ్రామాల వారిగా టోకెన్లు జారీ చేసి రైతులకు ఎరువులు అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగానే టోకెన్లు ఇవ్వడం ద్వారా రైతులు ఇబ్బందులు లేకుండా యూరియా పొందగలుగుతున్నారని మంత్రి తెలిపారు. ఈ పంపిణీ ప్రక్రియలో ఎక్కడా అవకతవకలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. కోఆపరేటివ్ మరియు మార్క్‌ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించామని, పోలీస్ విజిలెన్స్ విభాగాలతో కూడిన పర్యవేక్షణ వలన ఎక్కడా బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రంలో యూరియా పరిస్థితులను కేంద్ర మంత్రి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వానాకాలం సాగు విస్తారంగా సాగుతున్న ప్రస్తుత సమయంలో రైతులు యూరియా ఎరువుల కొరతను ఎదుర్కొంటున్నారని మంత్రి సోదాహరణంగా వివరించి, వచ్చే 20 రోజుల్లో 2 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేయాలని గట్టిగా కోరారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, తూర్పు తీరంలోని వివిధ నౌకాశ్రయాలకు రానున్న నాలుగు దిగుమతి నౌకల నుండి తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన యూరియా కేటాయించేందుకు అంగీకరించింది. ఈ నిర్ణయం వల్ల రైతులు ప్రస్తుత పంట దశలో సకాలంలో ఎరువులు పొందగలుగుతారని మంత్రి వెల్లడించారు. దిగుమతి సరఫరా కాకుండా, మూత పడటంతో కేంద్రం దేశీయ తయారీ యూనిట్ల నుండి కూడా అదనంగా 30,000 మెట్రిక్ టన్నుల యూరియాను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించడానికి కేంద్రం అంగీకరించినట్లు తెలిపారు. దీని వలన రాష్ట్రంలో ఎరువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉంటుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. అంతేకాకుండా, రామగుండం ఎరువుల కర్మాగారం నిలిచిపోయిన కారణంగా రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణలోనికి తీసుకొని వెంటనే ఉత్పత్తి ఆరంభించేలా చర్యలకు ఉపక్రమించాలని కేంద్ర మంత్రులను కోరడం జరిగింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వచ్చే 3,4 రోజుల్లో యూనిట్ తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ పరిణామాలతో తెలంగాణలో ఎరువుల లభ్యత మరింత మెరుగుపడుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ రోజు రాష్ట్రానికి –కరాయికల్, –కాకినాడ కంపెనీల ద్వారా 11,181 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రంలోని రైల్వే రేక్ పాయింట్లయిన కరీంనగర్, మిర్యాలగూడ, వరంగల్, పెద్దపల్లి ప్రాంతాలకు చేరిందని, రేపు మరో 9,039 మెట్రిక్ టన్నులు క్రిష్ణపట్నం కంపెనీల నుండి వరంగల్, సనత్ నగర్, కరీంనగర్ రైల్వే రేక్ పాయింట్లకు చేరనున్నాయని మంత్రి తెలిపారు. సెప్టెంబర్ నెలలో కేవలం నాలుగు రోజుల్లోనే రాష్ట్రానికి 28,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయిందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,20,112 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని, గత సంవత్సరం ఇదే సమయానికి 7,75,157 మెట్రిక్ టన్నుల అమ్మకాలు మాత్రమే జరిగాయని స్పష్టం చేశారు. నిన్న ఢిల్లీలో మన కార్యదర్శి కేబినేట్ సెక్రటరీని కలసి వచ్చే 20 రోజుల్లో రోజుకు కనీసం 10,000 మెట్రిక్ టన్నుల చొప్పున 2 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి సరఫరా చేయాలని గట్టిగా కోరినట్లు వివరించారు. రైతులు అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలని, ఒకేసారి అధిక మొత్తంలో నిల్వ చేసుకోవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. యూరియా సరఫరా వేగవంతం చేయాలని కేంద్రాన్ని వరుసగా విజ్ఞప్తి చేస్తున్నామని, రాష్ట్రంలో ఎరువుల కొరత లేకుండా రైతులకు సకాలంలో ఎరువులు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## పల్లెటూళ్లు అమ్మ పొత్తిళ్ళ రూపాలు

- సొంతూరిలో బాల్యపు జ్ఞాపకాలను నెమరేసుకున్న విద్యావేత్త డా. కోమటిరెడ్డి
- పచ్చని పొలాల్లో తీరుగాడిన పర్యావరణ ప్రేమికుడు కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి
- గ్రామీణం బలోపేతం కోసం పిలుపు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 5 :** ఆధునిక జీవితంలో మనం కోల్పోతున్న పల్లెటూరి అనుభూతిని, బాల్యపు జ్ఞాపకాలను తిరిగి తలచుకోవడం ఒక అద్భుతమైన అనుభవమని ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన స్వగ్రామంలోని పొలాలను సందర్శించి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. నాడు పొలాల మధ్య గడిపిన క్షణాలు, పచ్చదనం, స్వచ్ఛమైన గాలి మళ్లీ బాల్యపు రోజుల్లోకి తీసుకెళ్లాయని ఆయన పేర్కొన్నారు. పల్లెటూరు అంటే కేవలం ఒక గ్రామం మాత్రమే కాదు, అది ఒక సంస్కృతి. తరతరాలుగా మన జీవితాలకు జీవం పోస్తున్న వ్యవసాయ క్షేత్రాలు, వాటి చుట్టూ అల్లుకున్న జ్ఞాపకాలు ఎప్పటికీ చెరిగిపోవు. పల్లెలోని పొలాల్లో గడపడం అనేది కేవలం ఒక అనుభూతి మాత్రమే కాదు, అది మానసిక ప్రశాంతతను, ఆనందాన్ని ఇస్తుందని "ప్రత్యేకంగా దక్షిణాది" ప్రతినిధి తో పేర్కొన్నారు.

**ఆధునిక జీవితంలో గ్రామీణ స్ఫూర్తి....**

నేటి టెక్నాలజీ యుగంలో ప్రజలు నగరాల వైపు పరుగులు పెడుతున్నప్పటికీ, పల్లెటూరి జీవితానికి ఉండే ప్రశాంతత, సంతోషం వెలకట్టలేనివని డాక్టర్ గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పొలాల్లో చెమట చిందించే రైతులు, వారి కష్టం, పంటల పచ్చదనం, పక్షుల కిలకిలారావాలు అన్నీ కలిసి ఒక ప్రశాంతమైన వాతావరణాన్ని ఆవిష్కరిస్తాయని పేర్కొనడం గ్రామీనం ఔన్నత్యాన్ని తెలియజేసింది. పట్టణీకరణ పెరుగుతున్నప్పటికీ, మనం మన మూలాలను, గ్రామీణ జీవితాన్ని ఎప్పటికీ మర్చిపోకూడదని సూచించారు. గ్రామీణ జ్ఞాపకాలను నెమరువేసుకోవడం అనేది మన సంస్కృతిని, ప్రకృతిని గౌరవించడమేనన్నారు. అలాంటి అనుభూతిని పొందేందుకు, అప్పుడప్పుడు పల్లెటూరిలోని పొలాలను సందర్శించడం మన మనసు, శరీరానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్న గోపాల్ రెడ్డి గ్రామీణ భారతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని, గ్రామాలను, గ్రామీణ ప్రజలను, అక్కడి పొలాలను దత్తత తీసుకొనే ఒక మహోత్తర ఆలోచనకు శ్రీకారం చుట్టబోతున్నట్లు వెల్లడించారు. ఒక అద్భుత విద్యావేత్తగా పేరు దక్కించుకున్న డాక్టర్ గోపాల్ రెడ్డి పేర్కొన్న "దత్తత " ఆలోచన ఇప్పుడు ఆసక్తిని రికేత్తించేలా ఉండటం గమనార్హం. అయితే గోపాల్ రెడ్డి ఆశిస్తున్న ఈ సరికొత్త ఆలోచన పల్లెలను ప్రకాశవంతం చేస్తుందనడంలో ఎలాంటి అనుమానం లేదు

## డివిజన్ బిజెపి అధ్యక్షులు డాక్టర్ వంశీ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

### జీఎస్టీ సంస్కరణలకు కృతజ్ఞతగా అభినందనలు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 5 :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన జీఎస్టీ రేట్ల తగ్గింపు సంస్కరణలను స్వాగతిస్తూ, వివేకానంద నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎన్. వంశీ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వంశీ రెడ్డి మాట్లాడుతూ, దీపావళి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు గొప్ప కానుకను అందించిందని అన్నారు. ఈ జీఎస్టీ సంస్కరణల వల్ల సామాన్యులు, రైతులు, మధ్యతరగతి మహిళలు, యువతతో పాటు ఎంఎస్ఎంఈలకు నేరుగా ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని వంశీ రెడ్డి తెలిపారు. ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులకు, కార్యకర్తలకు వంశీ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## విజయ శారీస్ మూడో బ్రాంచ్‌ను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

### కొత్త బ్రాంచ్ ప్రజలకు మరిన్ని సౌకర్యాలను అందించాలని సూచన

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 5:** వివేకానంద కాలనీలో కొత్తగా ఏర్పాటు చేసిన విజయ శారీస్ సెంటర్ మూడో బ్రాంచ్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేశ్వరరావు విజయ శారీస్ యజమాని విజయ ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం రాజేశ్వరరావు కేక్ కట్ చేసి, విజయ శారీస్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, వ్యాపార రంగంలో కష్టపడి ముందుకు సాగుతున్న విజయ శారీస్ కుటుంబానికి అభినందనలు తెలిపారు. కొత్త బ్రాంచ్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కొత్త బ్రాంచ్ ప్రజలకు మరింత సౌకర్యాలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.





## చిట్యాల మండలంలో ట్రస్మా ఆధ్వర్యంలో

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**చిట్యాల నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 5 :** చిట్యాల మండలంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సదుల మధుసూదన్ ముఖ్య అతిథిగా, ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త, జాతీయ సలహాదారు విద్యారత్న లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాలరెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. అదేవిధంగా ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్ , నల్గొండ జిల్లా అధ్యక్షుడు మోహన్ రావు , స్థానిక ట్రస్మా మండల నాయకులు, పాఠశాల కరస్పాండెంట్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

**రాష్ట్ర అధ్యక్షుడు సదుల మధుసూదన్ మాట్లాడుతూ:** "ప్రభుత్వ, ప్రైవేట్ అనే తేడా లేకుండా ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. ఈరోజు సమాజంలో 60% కంటే ఎక్కువ విద్యార్థుల విద్య బాధ్యతను ప్రైవేట్ పాఠశాలలు భుజాన వేసుకున్నాయి. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం కాదు, అది సమాజాన్ని తీర్చిదిద్దే పవిత్రమైన ధర్మం. ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు రావడానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు.

**జాతీయ సలహాదారు డా. కోమటిరెడ్డి గోపాలరెడ్డి మాట్లాడుతూ:** "గురువు అనేది జీవితాంతం స్ఫూర్తినిచ్చే వ్యక్తి. ఒక చెట్టు అందరికీ నీడనిచ్చి తాను అక్కడే నిలబడినట్టే, ఉపాధ్యాయుడు తన్నల విజయాన్ని చూసి ఆనందిస్తాడు కానీ తన స్థానాన్ని మార్చుకోడు. విద్యార్థుల విజయాలు అన్నీ గురువుల శ్రమకు నిదర్శనం. ఒక గురువు చూపే మార్గం వలన ఒక విద్యార్థి జీవితమే కాదు, సమాజం మొత్తం మారుతుంది. ఈ రోజు మనమందరం ఉన్నత స్థానాల్లో ఉండటానికి కారణం మన గురువులే" అని ఆయన ఉద్బోధించారు

**వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్ మాట్లాడుతూ:** "ప్రతి తరం కొత్త సవాళ్లను ఎదుర్కొంటుంది. వాటిని ఎదుర్కొనే ధైర్యం, జ్ఞానం, విలువలు అందించేది గురువులే. గురువులు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపి సమాజానికి దిశ చూపుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలి" అని అన్నారు.

**జిల్లా అధ్యక్షుడు మోహన్ రావు మాట్లాడుతూ:** "ఉపాధ్యాయులు భవిష్యత్తు నిర్మాతలు. గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణాల్లోనూ విద్యా వెలుగును పంచేది గురువులే. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తేనే సమాజం ప్రగతి దిశగా సాగుతుంది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గురువులకు అంకితభావంతో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పాటలు, ప్రసంగాలు, నృత్యాలు ప్రదర్శించి వేడుకను మరింత విశిష్టంగా మార్చారు. పాఠశాలల తరపున ఉపాధ్యాయులను సన్మానించి బహుమతులు అందజేశారు. చిన్నారులు గురువులపై తమ కృతజ్ఞతను వ్యక్తపరచడం అందరినీ ఆకట్టుకుంది

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఏకగ్రీవంగా మాట్లాడుతూ:** "ఉపాధ్యాయుల స్ఫూర్తితోనే ప్రతి తరం ముందుకు సాగుతుంది. గురువుల త్యాగం వల్లే సమాజం బలపడుతుంది. ఉపాధ్యాయ దినోత్సవం కేవలం ఒక రోజు జరుపుకునేది కాదు, ప్రతి రోజూ ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వాలి" అని అభిప్రాయపడ్డారు.

# ఉపాధ్యాయుల కృషితోనే విద్యార్థులకు బంగారు భవిత

- ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్
- స్ఫూర్తి ప్రదాత ఉపాధ్యాయుడు: కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి

**చిట్యాల, నవభూమి, సెప్టెంబర్ 5 :** నల్గొండ జిల్లాలోని చిట్యాల మండలంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో ఈ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్ ముఖ్య అతిథిగా, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కోమటిరెడ్డి గోపాలరెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. వీళ్లతో పాటు ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె వినయ్ కుమార్ గౌడ్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రావుతో పాటు స్థానిక నాయకులు, స్కూల్ కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.సాదుల మధుసూదన్ మాట్లాడుతూ, ప్రైవేట్, ప్రభుత్వ టీచర్లు అనే తేడా లేకుండా ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. టీచర్ వృత్తి అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, అది సమాజాన్ని తీర్చిదిద్దే పవిత్రమైన ధర్మం అని ఆయన చెప్పారు. డాక్టర్ కోమటిరెడ్డి గోపాలరెడ్డి మాట్లాడుతూ, గురువులు జీవితాంతం మనకు స్ఫూర్తినిస్తారని అన్నారు. విద్యార్థుల విజయం గురువుల కష్టానికి నిదర్శనం అని ఆయన తెలిపారు. ఒక టీచర్ చూపించే మార్గం వల్ల విద్యార్థి జీవితమే కాదు, మొత్తం సమాజం మారుతుందని అన్నారు. ఈ వేడుకలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేసి టీచర్లను సత్కరించారు. పాటలు, ప్రసంగాలు, నృత్యాలతో అలరించారు. పాఠశాలల తరపున ఉపాధ్యాయులను సన్మానించి, బహుమతులు అందించారు. తమ గురువులపై చిన్నారులు చూపిన కృతజ్ఞత అందరినీ ఆకట్టుకుంది.ఈ వేడుకలో పాల్గొన్న వారంతా ఉపాధ్యాయుల త్యాగం వల్లే సమాజం బలపడుతుందని, అందుకే ప్రతి ఒక్కరూ టీచర్లను గౌరవించాలని ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు















## వినాయక మండపాలను సందర్శించిన ఎర్రబెల్లి సతీష్ రావు, కాలనీ వాసులతో కలిసి ప్రత్యేక పూజలు





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 5.:** వినాయక నవరాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు గణేష్ మండపాలలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు శుక్రవారం సందడి చేశారు. ఆల్విన్ కాలనీ 124వ డివిజన్‌లోని వాంబే కాలనీలో టీమ్ 007 యూత్ అసోసియేషన్, గణేష్ నగర్‌లో సోమేశ్వర్రావు, కేటీఆర్ కాలనీలో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**మేడ్చల్- సెప్టెంబర్ 5 :(నవభూమి ప్రతినిధి)** సామాన్యులపై భారం పడకుండా జీఎస్టీ పైన భారీ తగ్గించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు జెల్లీ శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. స్థానిక స్వామి వివేకానంద విగ్రహం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయంతో జిఎస్టి పైన భారీ తగ్గింపు చేసిన కారణంగా సామాన్యుడికి నిత్యవసర వస్తువుల పైన పన్ను భారం తగ్గిందన్నారు. పేద ప్రజలకు అండగా ఉండే నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, బిజెపి యల్లంపేట మున్సిపల్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్,పార్టీ సీనియర్ నాయకులు కిషన్ రావు,పాతూరి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్తా, రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ నాయకులు బట్టు నాగేశ్వర్ రావు, మున్సిపల్ మాజీ మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి,కిసాన్ మోర్చా మున్సిపల్ అధ్యక్షులుసత్యనారాయణ,నాయకులు బొజ్జ వంశీధర్ రెడ్డి ,మహిళా నాయకురాలు ,పుష్ప మల్లారెడ్డి, నర్సింగ్ రావు, భిక్షపతి, ఎంఆర్పీఎస్ నాయకులు పరుశరామ్,బాల నర్సింహ తదితరులు పాల్గొన్నారు

## లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, దిల్సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో

# వైభవంగా ఉపాధ్యాయ దినోత్సవం

**హైదరాబాద్/దిల్సుఖ్‌నగర్ నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 5 :** లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, దిల్సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా, ఆనందభరితంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక రోజు పాటు ఉపాధ్యాయుల స్థానంలో నిలిచి తరగతులను బోధించడం ద్వారా విలువైన అనుభవాన్ని పొందారు. ఈ వేడుకలో ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త, ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ జాతీయ సలహాదారు, విద్యారత్న లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాలరెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని, “ఉపాధ్యాయుల స్థానంలో విద్యార్థులను ఉంచడం ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది, బోధన నైపుణ్యం అభివృద్ధి చెందుతుంది. మంచి ఉపాధ్యాయులు శక్తివంతమైన దేశానికి బలమైన పునాది” అని ప్రసంగించారు. ఆయన ఉపాధ్యాయుల విలువను చెట్టు ఉదాహరణతో విద్యార్థులకు స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీమతి కోమటిరెడ్డి మంజుల రాణి గారు, యంగ్ డైనమిక్ డైరెక్టర్ కోమటిరెడ్డి అభిషేక్ రెడ్డి గారు, వైస్ ప్రిన్సిపల్ మాధవి సాంగి గారు, ఇన్‌ఛార్జ్ అండాల మేడం, నందిని మేడం, బజాజ్ మేడం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. డైరెక్టర్ అభిషేక్ రెడ్డి గారు తన ప్రసంగంలో, “నేను ఈ స్కూల్ నుండే చదివి ఈ స్థాయికి రావడంలో నా ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఎంతో సహకరించింది. ఉపాధ్యాయులను గౌరవించడం ఎప్పటికీ మరిచిపోరాని ఋణం” అని అన్నారు. డైరెక్టర్ మంజుల మేడం గారు విద్యార్థులతో తన అనుభవాలను పంచుకుంటూ, “ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పడం మాత్రమే కాదు, జీవిత విలువలను కూడా బోధిస్తారు. విద్యార్థులు ఎక్కడ ఉన్నా, గురువుల ఋణం జీవితాంతం మరిచిపోకూడదు” అని ప్రేరణాత్మకంగా ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రేరణాత్మక ప్రసంగాలు, వినోదాత్మక ఆటలు నిర్వహించబడ్డాయి. ప్రాక్సీ టీచర్లు మరియు ఉపాధ్యాయులకు బహుమతులు అందజేయడం ద్వారా వేడుక మరింత విశేషంగా మారింది. మేనేజ్మెంట్ మరియు విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవం మరియు స్వయంపాలన దినోత్సవం కలయికగా జరిగిన ఈ వేడుక, ఉపాధ్యాయ-విద్యార్థుల బంధాన్ని మరింత బలపరిచింది.























